కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 1, సెప్టెంబర్ 2023 16 పేజీలు

## జిల్లా కలెక్టర్‌కు రాఖీ కట్టిన చిన్నారులు



2వ పేజీలో...

# వీధి కుక్కలతో భయం.. భయం

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** వీధి కుక్కలు మనుష్యులపై, పశువులపై, వాహనదారులను వెంబడిస్తూ దాడులు చేయడం వలన ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కొరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి ఐదు మున్సిపాల్టీలతో, 18 మండలాలతో పాటు మరో రెండు కొత్త మండలాలలో వీధి కుక్కల బెడద ఎక్కువ కావడంతో పాటు పశువులు పై దాడులు చేసి గాయపరచడంతో అవి తీవ్ర గాయలపాలై మృతి చెందుతున్నాయి.

2 లో..

- రాత్రి పూట గుంపులు గుంపులుగా తిరుగుతున్న కుక్కలు
- రోడ్డు వెంట వెళ్లుతున్న మనుష్యుల పై దాడులు
- ఇప్పటికే అనేక గేదలు, గొర్రెలు, మేకలు మృతి
- భయాదోళనలో ప్రజలు



## జాతీయ రహదారి పనుల్లో వేగం పెంచాలి



జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

**కరీంనగర్ ప్రభాతవార్త:** జాతీయ రహాదారి పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి కరీంనగర్ జాతీయ రహాదారి భూ సేకరణ, ఇరిగేషన్ పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ రహదారి పనుల్లో వేగం పెంచాలని, ఇరిగేషన్ పనులు సాంకేతిక సమస్యలతో జాప్యం కాకుండా చూడాలన్నారు. ప్రాజెక్టులకు సంబంధించి పూర్తిచేసేలా ప్రణాళికను రూపొందించాలని, మండల స్థాయిలో ఎఈలతో పనులను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్, ఎల్ఏ, ఆర్ అండ్ ఆర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.సదానందం, ఆర్ అండ్ బి ఇంజనీర్ శ్రీనివాస్‌రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## మీ రక్షణే పోలీసు బాధ్యత

- ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాం
- రక్షాబంధన్ వేడుకల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

16 లో..



## ఓటర్ నమోదులో రాజకీయ పార్టీ ప్రతినిధుల పాత్ర కీలకం

- ఓటరు నమోదు ఈనెల 19 వరకు అవకాశం
- అర్హులైన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఓటర్ నమోదు విషయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అన్నారు.



2వ పేజీలో...

# వీధి కుక్కలతో భయం.. భయం

మొదటి పేజి తురువాయి..

అంతే కాకుండా రోడ్డు వెంట వెళ్లుతున్న చిన్న పిల్లలపై, పెద్ద మనుష్యులపై దాడి చేస్తూ కరవడంతో తీవ్ర గాయలై చికిత్సలు చేయించుకోవడం జరుగుతుంది. అంతే కాకుండా రోడ్డు వెంట వెళ్లుతున్న ద్విచక్ర,వాహనాలతో పాటు, పెద్ద వాహనాల వెంట పడి తరుముతున్నాయి. భారీ వాహనదారులకు ప్రమాదాలు జరుగడం లేదు కానీ,ద్విచక్ర వాహనదారులను వెంబడించడంతో భయబ్రాంతులకు గురై వాహనం నుండి కింద పడి పోవడం కుక్కలు కింద పడ్డ వాహనదారులపై దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలవుతున్నారు. అంతే కాకుండా రాత్రి సమయంలో చౌరస్తాల వద్ద గుంపులు గుంపులుగా 10 నుండి 20 వరకు కుక్కలు ఉండడంతో రాత్రి పూట వెళ్లుచున్న వారిపై దాడులు చేసి కరుస్తున్నాయి. జగిత్యాల పట్టణంలోని కృష్ణనగర్, బైపాస్ రోడ్డు, అరవింద్ నగర్, సాయిబాబా గుడి, విద్యానగర్, హనుమాన్ వాడ, విజయపురి, గోవిందుపల్లే, బాలాజీ టాకీస్, గాంధీనగర్, ధరూర్‌క్యాంప్, కాపువాడ తదితర ప్రాంతాలలో వీది కుక్కలు రోడ్ల పై సంచరిస్తూ గుంపులుగా ఉంటూ దాడులు చేస్తున్నాయి.ఓ వారం క్రితం గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో ఓ బాలిక, వృద్దులురాలిపై దాడి చేసి కరువడంతో ఇద్దరు మృత్యువాత పడ్డారు. సోమన్‌పల్లి, మల్యాల మండలం రాంపూర్, పెగడపల్లి మండలం నంచర్ల, ధర్మపురి మండలం నంచర్ల ప్రాంతాలలో కుక్కల బెడద ఎక్కువగా ఉండడం పిల్లలపై, పెద్దలపై, పశువులపై, గోర్రెలు, మేకల పై దాడులు చేయడంతో తీవ్ర గాయాలు పాలై ఆసుపత్రిలో చికిత్సలు పోందగా , కొన్ని మృత్యువాత పడుతున్నాయి.అంతే కాకుండా కథలాపూర్ మండలంలోని గంభీర్‌పూర్ గ్రామంలో గతంలో గొర్రెలపై దాడి చేయడంతో సుమారు 22 గొర్రెలు మృతి చెందినాయి. రాయికల్ మండలంలోని బోర్నపల్లి, జగన్నాత్ పూర్ గ్రామంలో పశువులు, గొర్రెలపై దాడి చేయడంతో 20 వరకు మృతి చెందాయి. కానీ వారికి ఇప్పటికీ ఎలాంటి ఆర్థిక సహాయం రాలేదని భాదితులు పేర్కొంటున్నారు.మల్యాల మండలంలోని ముత్యంపేటలో, పెగడపల్లి మండలంలోని దీకొండ. వెల్గటూర్ మండలంలోని ముత్తునూర్, రాంనూర్, చేగ్యాం తదితర గ్రామాలలో పశువులు, గొర్రెలు మేకలపై అనేక సార్లు గాయపర్చగా అందులో కొన్ని మృతి చెందినాయి.కోరుట్ల టౌన్‌లోని అల్లమయ్య గుట్ట ప్రాంతంలో గుంపులు, గుంపులు కుక్కలు ఉండి దాడులు చేసి పలువురిని గాయపరుస్తున్నాయి.మెడిపల్లి మండలం మన్నేగుడేంలో గతంలో పశువులపై దాడి చేసి గాయపర్చిన విషయం తెలిసిందే.జగిత్యాల రూరల్ మండలంలోని హన్మాజిపేట, ధరూర్, సోమన్ పెల్లి, దాడి చేయగా హన్మాజిపేటలో కుక్కల బెడద ఎక్కువగా ఉన్నవి.గొల్లపల్లి మండలంలోని లోత్తునూర్, రాఘవపట్నం, శేకల్ల గ్రామాలలో అనేక మార్లు పశువులను గాయపర్చగా రైతులు ఆ పశువులకు వైద్య చికిత్సలు చేయించుకుంటున్నారు. అలాగే ధర్మపురిలో, సందయ్యపల్లే, పాశిగాం గ్రామంలో మనుష్యులపై . పశువులపై కుక్కలు దాడి చేయడంతో భయబ్రాంతులకు గురౌతున్నారు. ఈ కుక్కల దాడులలో అనేక పశువులు, గొర్రెలు, మేకలు మృత్యువాత పడుతుండగా,మనుష్యులపై దాడి చేయడంతో చికిత్స పొందుతున్నారు. కాగా గతంలో జగిత్యాల పట్టణంలో వీది కుక్కల బెడద ఎక్కువగా ఉన్నదని ప్రజావాణిలో గతంలో ఫిర్యాదు చేయగా పట్టణంలో విచ్చలవిడిగా తిరుగుతూ గాయపర్చుతున్న వీధి



కుక్కలను పుట్టుక శాతాన్ని నిర్మూలించడానికి పశువైద్య శాస్త్ర చికిత్సల నిపుణుల బృందంతో ఆపరేషన్లు చేయించి వీధి కుక్కల పుట్టుక శాతాన్ని తగ్గిస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.ఇప్పటికెనా సంబంధిత అధికారులు స్పందించి జగిత్యాల జిల్లాలోని వీధి, పిచ్చి కుక్కల బెడద నుండి చిన్నారులను, పెద్దలను, పశువులను, మేక, గొర్రెలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

**భయం భయంగా రోడ్డు వెంట వెళుతున్నాం: అయిల్నేని రంజిత్,జగిత్యాల**



ప్రతి రోజు వీధి కుక్కలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గొల్లపల్లి రోడ్ స్మశాన వాటిక ప్రాంతంలో బైపాస్ రోడ్డు నుండి ధర్మపురి రోడ్డు వరకు వీధి కుక్కలు గుంపులు, గుంపులుగా ఉంటూ మధ్యాహ్నం వాహనాలకు అడ్డంగా రావడం, రాత్రి సమయంలో ద్విచక్ర వాహనాల వెంట పడి తరుమడం వాహనదారులు కింద పడి పోవడం వారిని గాయ పరచడం జరుగుతుంది.అంతే కాకుండా చిన్న పిల్లలు రోడ్డు వెంట పోతుంటే వారిని గాయపరుచడం జరుగుతుంది.ప్రతి రోజు కుక్కలతో సాహవాసం చేయడం జరుగుతుంది. వీటిని ఊరి చివర ప్రాంతాలకు తరలించాలని కుక్కల బెడద నుండి కాపాడలని కోరుతున్నాను.

**అధికారులు స్పందించి కుక్కలను తరలించాలి: బోనగిరి సురేష్,జగిత్యాల**



జిల్లాలో విద్యార్థులు,పెద్దలు,పాదచారులు,ద్విచక్ర వాహనదారులు రోడ్డుపైన వెళుతుంటే వీధి కుక్కలు తరుముకుంటూ గాయపరుస్తున్నాయని, జగిత్యాల పట్టణంలోని కుక్కలు వీధుల వెంట ఎక్కువగా ఉన్నాయని,వాటికి ఆహారం దొరకకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ మనుషులను గాయపరుస్తున్నాయని, కొత్తబస్టాండ్,రామ్ బజార్,నిజామాబాద్ రోడ్డు,టవర్ ప్రాంతాలలో ఎక్కువగా ఉన్నాయని సంబందిత అధికారులు పట్టణం నుండి కుక్కలను తరలించాలని పేర్కొన్నారు.

# ఓటర్ నమోదులో రాజకీయ పార్టీ ప్రతినిధుల పాత్ర కీలకం

మొదటి పేజి తురువాయి..



గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వీప్ యాక్టివిటీస్ మీద గ్రామ పంచాయతీ,మున్సిపాలిటీ,ఎడ్యుకేషన్ ఇనిస్ట్యూషన్స్‌లలో ఓటర్ ఎన్రోల్మెంట్ చేయడానికి యువతను ఫామ్ 6 ద్వారా గాని బిఎల్వో యాప్ ద్వారా ఓటర్ హెల్ప్‌లైన్ ద్వారా నమోదు చేయిస్తున్నట్లు వివరించారు.ఈ నెల 19 వరకు మాత్రమే టైం ఉందని ఓటర్ నమోదుకు మీ సహకారం చాలా అవసరమని పేర్కొన్నారు.బూత్ లెవల్ ఏజెన్సీలు నియమించుకోవాలని గతంలోనే ఎన్నికల నియమ నిబంధనలు వివరించి ఎలక్ట్రోల్‌రోల్ మీకు అందజేయడం జరిగిందని చెప్పారు.స్పెషల్ సమ్మర్ రివిజన్లో భాగంగా ఈనెల 26,27 తారీఖులలో స్పెషల్ క్యాంపెయిన్ డే ఏర్పాటు చేసుకొని పోలింగ్ స్టేషన్‌లో బిఎల్వోల ద్వారా ఓటర్ రోల్‌వారికి అందజేసి అందరినీ ఐడెంటిఫికేషన్ చేయడం ద్వారా చాలా వరకు డెత్ ఓటర్స్ గుర్తించామని చెప్పారు.ఎన్నికల నియమనిబంధనలు పాటిస్తూ డెత్ ఓటర్స్ విషయంలో నోటీస్ ఇవ్వడంతో పాటు ఫీల్డ్ ఎంక్వయిరీ చేయడం డెత్ సర్టిఫికేట్స్ తీసుకోవడం వీటన్నిటిని పరిగణలోకి తీసుకొని పారదర్శకంగా చేయడం జరుగుతుందని వివరించారు.డెత్,పర్మినెంట్,షిఫ్టెడ్,డూప్లికేట్ కేటగిరి వారీగా ప్రణాళిక బద్ధంగా వెరిఫికేషన్ చేస్తున్నట్లు చెప్పారు.అలాగే పర్మినెంట్ల షిఫ్టెడ్ ఓటర్స్ విషయంలో జాగ్రత్తగా చేసే విధంగా తగు ఆదేశాలు జారీ చేశామని వివరించారు.ట్రాన్స్‌జెండర్స్ కోసం వచ్చే వారం స్పెషల్ క్యాంపెయిన్ టిఆర్‌నగర్‌లో నిర్వహించి ఓటర్ నమోదు చేస్తున్నట్లు వివరించారు.కలెక్టర్ కార్యాలయంలో ఓటర్ హెల్ప్‌లైన్ నెంబర్ 1950 ఏర్పాటు చేసినట్లు ఎక్కడైనా ఎటువంటి సమస్యలు ఉన్న ఈ నెంబర్‌కి కాల్‌చేసి సమస్యను పరిష్కరించుకోవచ్చు అని అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో టోటల్ ఫార్మ్స్ 4537 తీసుకోవడం జరిగిందని అలాగే కోరుట్లలో ఫామ్స్ 3358,ధర్మపురి నుంచి 2765 రిసీవ్ చేసుకోవడం జరిగిందని చెప్పారు.యుద్ధ ప్రాతిపదికన ఓటర్ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు.గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు ఓటర్ ఎన్రోల్మెంట్ విషయంలో మాకు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్,గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో క్రమశిక్షణ వారి అభివృద్ధికి నాంది

**- రాజకీయ నిర్ణయంతోనే వ్యవస్థలో మార్పు - ఉత్తమ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ**

**- ప్రతి విద్యార్థి ఓ గోల్‌తో ముందుకు వెళ్లాలి - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విద్యార్థుల్లో క్రమశిక్షణతోనే వారి అభివృద్ధికి నాంది అని రాజకీయ నిర్ణయంతోనే వ్యవస్థలో మంచి మార్పు వస్తుందని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజం,రాజకీయాలపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు సమాజానికి మూల స్తంభాల లాంటివారన్నారు. తెలంగాణ సచివాలయంలో బుధవారం నాడు తన ఛాంబర్‌లో సీఓఈ (కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీ) విద్యార్థులకు మంత్రి కొప్పుల ఈశ్వర్ ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలే విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తాయని గుర్తించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంలో అనేక మార్పులు తీసుకువచ్చిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా గురుకుల విద్యావిధానాన్ని అభివృద్ధి చేశారన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు విద్యకు దూరం కాకుండా ఉండేందుకు అధిక ప్రాధాన్యత కల్పించిన విషయాన్ని అందరూ గమనించాలన్నారు.తెలంగాణ గురుకుల పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఐఐటీ, నీట్, ట్రిపుల్ ఐటీల్లో సీట్లు సాధించారన్నారు.2022-23 సంవత్సరంలో ఐఐటీలో 62 మంది, నీట్, ట్రిపుల్ ఐటీల్లో 113 మంది విద్యార్థులు, ఎంబిబిఎస్ 205 మంది,ఇంజనీరింగ్ కాలేజిల్లో 800 మంది విద్యార్థులు సీట్లు సాధించారని వెల్లడించారు. గతంలో ఒక్క కాలేజి ఆఫ్ ఎక్సలెన్సీ ఉండగా తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి సంఖ్యను 38కి పెంచిందని చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పిన ప్రకారం విద్యార్థుల భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉంటుందని,ప్రతి విద్యార్థి మంచి విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు.తెలంగాణ



ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యావిధానాలు ఇతర రాష్ట్రాల ప్రతినిధుల బృందం సైతం వచ్చి పరిశీలించి వెళుతున్నారని చెప్పారు.తమ తమ రాష్ట్రాల్లోని కాలేజి ఆఫ్ ఎక్సలెన్సీ విధానం అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నాయని చెప్పారు.ఇది తెలంగాణ ప్రభుత్వానికే గర్వకారణమన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న మౌళిక వసతులు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ప్రయోజకులుగా ఎదిగి,తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలన్నారు.ఇప్పటికే గురుకుల విద్యాలయాల్లో చదువుతున్న మారుమూల పల్లెల విద్యార్థులు ఎందరో ఉన్నత స్థాయిలో ఉన్నారని కొనియాడారు.గ్రామీణా ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి అందుబాటులోనే గురుకుల పాఠశాలలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమంలో గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ నవీన్,నికోలస్,సాంఘీక సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ హన్మంత్‌నాయక్,ఓఎస్‌డి రంగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు రాఖీ కట్టిన చిన్నారులు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాఖీ పౌర్ణమి సందర్భంగా గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, పెద్దపల్లి అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిసి రాఖీ కట్టి దీవెనలు అందుకుతున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెల కట్టలేని బంధాలను, అనుబంధాలను గుర్తు చేసేది రక్షాబంధన్ అని, ఈ రక్షా బంధన్ వేళ వయస్సుతో సంబంధం లేకుండా, కుల, మతాలు, బీద, గొప్ప అన్న బేధం లేకుండా సోదరులు చల్లగా ఉండాలని, సోదరీమణులు అందరూ తమ సోదరులకు రాఖీ కట్టి పండుగలా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, అంగన్‌వాడీ చిన్నారులు, టీచర్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ తానుపర్తి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలంలోని బురహాన్‌మియాపేట గ్రామంలోని మాజీ సర్పంచ్ గోదాల మోహన్‌రెడ్డి,ఉపసర్పంచ్ అనిల్‌రెడ్డి నానమ్మలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం వీడి కుటుంబాలను కరీంనగర్ ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ తానుపర్తి భాను ప్రసాదరావు పరామర్శించి ఈ చిత్రపటాలకు పూలమాలలు వేసి సంతాపం ప్రకటించారు. గ్రామానికి చెందిన చౌదరి కనుకయ్య మంగళ వారం గుండెపోటుతో మృతి చెందడడంతో వీరి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు. వీరి వెంట మాజీ సర్పంచ్ మండల రాజనరసయ్య, మోహన్‌రావు, టిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, దూళికట్ట సర్పర్ కావేరి భూమేష్, కేడిసిసి జిల్లా మాజీ డైరెక్టర్ కుక్కిరాల మహేశ్వరరావు,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నర్నేని సుధాకర్‌రావు,శరత్‌రెడ్డి,మాజీ సర్పంచ్ తానుపర్తి సునీత,సుధాకర్‌రావు, సంజీవరావు,మారం కొము రయ్య,గుడుగుల మహేందర్‌లు ఉన్నారు. జూలపల్లి ఎంపిపి కూసు మట్ల రమాదేవి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు,జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణులు వారి కుటుంబాన్ని పరామ ర్శించారు.

## గాయపడ్డ యువకుడికి ఆర్థిక సహాయం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన ఉగిలే జలంధర్ అనే వ్యక్తి గడ్డి కోసే యంత్రంలో వారం రోజుల క్రితం చేతు ఇరుక్కొని తీవ్ర గాయాలు కాగా, పూర్వ విద్యార్థులు సేకరించి రూపాయలు 50వేలను పూర్వ విద్యార్థుల అధ్యక్షులు రమణ బాధితుడు తండ్రి సత్తయ్యకు గురువారం అందజేశారు. గ్రామ సర్పంచ్ అంబిరీ కల్పన నరేష్ చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబిరి మహేష్, అంబర బండ మహేందర్, ప్రమోద్, ఉగిలే మధు, సురేష్, ప్రభాకర్ తదితరులున్నారు.

## రాఖీలు కట్టి నిరసన తెలిపిన ఏఎన్‌ఎంలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



పండుగ రోజు సైతం ఏఎన్‌ఎంలు తమ ఆందోళనను కొనసాగించారు. రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ఏఎన్‌ఎంలు చేపట్టిన సమ్మె గురువారం 17వ రోజుకు చేరుకుంది. నిరసన కార్యక్రమంలో భాగంగా రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని పోలీసులకు, స్థానిక ప్రజలకు రాఖీలు కడుతూ ప్రభుత్వ వైఖరిని నిరసించారు. తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేసేంత వరకు ఆందోళనలను కొనసాగిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఎన్‌ఎం నానయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సావిత్రి, జిల్లా ఉపాధ్యక్షులు ఆనందబాయ్, వెంకటమ్మ, సహాయ కార్యదర్శి విజయ సుందరి, తులసి, లక్ష్మీ పాల్గొన్నారు.

## మైనార్టీ బంధు పథకంతో ముస్లింలను మోసం చేస్తున్న కేసీఆర్

**- డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు**

**- కాంగ్రెస్‌లో చేరిన ముస్లిం మైనార్టీ యువకులు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీ బందు పథకంతో ముస్లింలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆస్రా కాలనీకి చెందిన ముస్లిం మైనార్టీ యువకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువత మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ నుంచి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఇప్పటికీ మంజూరు చేయలేదని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరణంలో మైనార్టీ బంధు పథకంతో రాజకీయ లబ్ది పొందేందుకు ఇలాంటి వాగ్దానాలు చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ తప్పుడు మామీలకు మైనార్టీలు మోసపోవద్దని, కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్జుమన్ అలీ, జునైత్, మతిన్, ఖీజర్ తదితరులు పాల్గొన్నారు.

## బంధాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



అన్నా చెల్లెళ అను బంధానికి పత్రీక అయిన రక్షాబంధన్ వేడు కలను జిల్లా వ్యాప్తంగా అన్నా చెల్లెళ్ల తమ్ముళ్ల అక్కలు అందరూ వైభవంగా జరుపు కున్నారు. తరతరల నుంచి వస్తున్న ఈరాఖీ పండు గను జరుపు కోవడానికి అన్నదమ్ములకు రాఖీ కట్టడానికి ఎక్కడెక్కడో ఉన్న చెల్లెళ్లు అక్కలు అన్నదమ్ములు ఇంటికి వెళ్లి రాఖీ కడతారు. ఈరోజు కూడా అన్నాచెల్లెళ్లు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ బంధాన్ని పెంచుకున్నారు.

## భగత్ గెలుపే మా లక్ష్యం

త్రిపురారం,31ఆగష్టు,ప్రభాతవార్త:

నాగార్జున సాగర్ అభివృద్ధి ప్రధాత ,ప్రజల మనిషి ,యువ బిసినేత నోముల భగత్ విజయం కొరకు మేమంతా కృషి చేస్తామని బిసి సంఘం నాయకులు తెలిపారు.గురువారం స్థానిక ఫౌంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బి.నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి బిసి సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై తక్షణమే స్పదించడంతోపాటు నియోజకవర్గంలో బిసిలకు సముచిత స్థాణం కల్పించిన నోముల నర్సింహయ్య వారసుడిగా, ప్రజా నాయకుడిగా ఎమ్మెల్యే భగత్ అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తీర్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరిచారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృధినద ,సంక్షేమ పథకాలను అర్హులకు అందించడంలో విశేష కృషి చేసిన భగత్‌ను రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుని కెసిఆర్‌కు కానుకగా ఇస్తామన్నారు.అపోహలు నమ్మవద్దని, బిసిల మంతా భగత్ వెంటే ఉంటామన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాంచంద్రయ్య,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి,ఎంపిటిసి అంబటి రాము,సర్పంచులు చెవుల రామయ్య, చిమట మట్టయ్య, ఏఎంసి డైరెక్టర్ తిక్కనబోయిన నాగరాజు యాదవ్, ,నాగరాజు, వెంకటేశ్వర్లు, గుండెబోయిన వెంకన్న,వెంకటేశ్వర్లు, లింగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## పండగ పూట విషాదం

**-తమ్ముడి మృతదేహానికి రాఖీ కట్టిన అక్క**

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలో పండగ పూట విషాద ఛాయలు అలుముకున్నాయి. తమ్ముడికి రాఖీ కడుదామని వచ్చిన అక్కడ తమ్ముడు నర్సింలును విగత జీవిగా చూసి మృతదేహానికి రాఖీ కట్టి బోరున విలపించడంతో అందరూ కన్నీటి పర్యంతమయ్యారు. ముస్తాబాద్‌లో అనవేని నర్సయ్య అనే వ్యక్తి పొలానికి నీళ్ల కట్టేసి వస్తానని వెళ్లిన ఎంత సేపటికి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు నర్సింలు ఆచూకీ కోసం వెతుకగా పొలం వద్ద బావిలో పడ్డాడని గ్రహించి పోలీసులకు సమాచారం అందించగా, కొన్ని గంటల పాటు బావిలో గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు నర్సింలు మృతదేహాన్ని బయటకు తీయడంతో పండుగ పూట ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకోవడం అక్కడ తమ్ముడి మృతదేహానికి రాఖీ కట్టి రోధించిన తీరు పలువురిని కంట తడి పెట్టించింది. సంఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాజీవ్ రహదారిపై కారు టెర్రర్

**-అతివేగంతో స్కూటీని ఢీకొట్టిన కారు**

**- వ్యక్తి దుర్మరణం...**

**-విద్యుత్ స్తంబాలు ధ్వంసం**

తిమ్మాపూర్ ,ప్రభాత వార్త:





రాజీవ్ రహదారిపై కారు టెర్రర్ సృష్టించింది.పండుగ వేల ఓ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది.ఈ విషాద ఘటన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో గురువారం జరిగింది.ఉదయం హైదరాబాద్ వైపు నుంచి కరీంనగర్ వస్తున్న కారు అతివేగంతో రోడ్డు దాటుతున్న స్కూటీని ఢీకొట్టింది.ఈ ఘటనలో తిమ్మాపూర్‌కు చెందిన అట్ల పోచమల్లు యాదవ్ (50),స్కూటీ అక్కడికక్కడే మృతి చెందారు.కారు పోచమల్లు స్కూటీని ఢీకొని అదే వేగంతో ఎదురుగా ఉన్న రెండు కరెంట్ స్తంబాలను ఢీకొట్టి నిలిచిపోయింది.నుజ్జునుజ్జయిన స్కూటీని,కారు..ఈ కారుతో పాటు,స్కూటీ నుజ్జునుజ్జయాయి.దీంతో కారు వేగం ఎంత ఉందో అర్దమవుతుంది.మృతుడు స్దానికుడు కావడంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు పెద్ద ఎత్తున సంఘటన స్దలానికి చేరుకున్నారు.కుటుంబ సభ్యులు రోధనలు మిన్నంటాయి.ఈ ప్రమాదంలో కారులో ప్రయాణీస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.ఎస్సై ప్రమోద్ రెడ్డి సంఘటనా స్దలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు.ప్రమాదానికి సంబందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడిగా ఎడవెల్లి భాస్కర్‌రెడ్డి

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎడవెల్లి భాస్కర్‌రెడ్డిని గురువారం రోజున జరిగిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు లయన్స్ క్లబ్ జిల్లా నాయకులు తెలిపారు. కార్యదర్శిగా ఆకవరంమఠం శివప్రసాద్, కోశాధికారిగా ఏలేటి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కనపర్తి సత్యం, జంగ వెంకటరమణారెడ్డి, సహాయ కార్యదర్శిగా గంప చంద్రశేఖర్, మెంబర్షిప్ అధ్యక్షులుగా శేషం నర్సింహాచారిలను ఎనుకున్నట్లు వారు తెలిపారు. కోహెడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల లయన్స్ క్లబ్‌ను ఏర్పాటుచేసినట్లు కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ సెక్రటరీ మంద వెంకటరమణారెడ్డి, జోన్ చైర్మన్ దొమ్మాట జగన్‌రెడ్డి, రావికంటి కృష్ణ కిషోర్, కోహెడ మండల అధ్యక్షులు పొన్నాల లక్ష్మణ్, లయన్ మెంబర్స్ భీమ్‌రెడ్డి రాజిరెడ్డి, సంజీవరెడ్డిలు తెలిపారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



భారతీయ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతిరూపంగా భావించే రక్షాబంధన్ వేడుకలను గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు పుట్టింటికి చేరుకొని తమ సోదరులకు ప్రేమతో కలకాలం సంతోషంగా జీవించాలని కోరుతూ రాఖీలు కట్టి దీవిస్తారు అన్నాచెల్లెళ్ల మధ్య అనుబంధాన్ని చాటి చెప్పే పండుగా రాఖీ పండుగ. ప్రతి ఏటా శ్రావణమాసం పౌర్ణమి రోజున రాఖీ పండుగను ఆనందోత్సవాల మధ్యయ జరుపుకుంటారు. అన్నాచెల్లెల్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు సూచకంగా నిర్వహించుకునే మహోత్తరమైన పండుగ రాఖీ. రాఖీ పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని శ్రీసాయిబాబా ఆలయంతో పాటూ పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**శివమార్కండేయ కోటి నవదుర్గా ఆలయంలో...**



ఈ జంద్యాల పౌర్ణమి సందర్భంగా స్థానిక శివమార్కండేయకోటి నవదుర్గాలయం ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో జంద్యాలు ధరించారు. మహిళలు పెద్ద ఎత్తు మంగళహారతులతో స్వాగతం పలుకగా శివపార్వతుల శోభాయాత్ర

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

- 300 మంది బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక
- పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

పాలకుర్తి, ప్రభాతవార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలనలో పూర్తిగా విఫలం అయ్యాయని, ఇక కాంగ్రెస్ మళ్లీ పునర్ వైభవం తిరిగి పొందుతుందని, ఈసారి పక్కా మళ్లీ దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ వస్తుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. పాలకుర్తి మండలం కుక్కలగుడూర్‌లో మండల అధ్యక్షులు, సర్పంచ్ ముక్కెర శ్రీనివాస్ గౌడ్, కుక్కలగుడూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడం బాపు ఆధ్వర్యంలో 300 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. పార్టీలో చేరిన వారిలో బియ్యల విఠల్, బొడ్డు పెద్ద రాయమల్లు, నలిమెల మల్లేష్, మేడం ప్రభాకర్, కానిగంటి సత్తయ్య, నల్లపు తిరుపతి, బైరి లచ్చయ్య, బొమ్మగాని కొండయ్య, గైని మహేష్, బైరి వెంకటేష్, బూరుగు రవి, మేడవేణి ఒదెయ్య, కూన శంకరయ్య, సిద్ద భూమయ్య, గడిచర్ల చంద్రయ్య చిప్పరి వెంకటేష్, తిప్పని లచ్చయ్య, బాదరవేణి మొండయ్య, తిప్పని మహేష్, తిప్పని వెంకటేశం, మెంద స్వామి, చింతకింది పోచయ్య, ఆడెపు అంజి, ఎనగందుల రవి తదితరులున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి రామగుండంలో కూడా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేందుకు ప్రతీ ఒక్కరూ సైనికునిలా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొదురుపాక తిరుపతి, సీనియర్ నాయకులు శ్రీపతి సురేష్, నాయకులు గాదె సుధాకర్ పటేల్, మంథని స్వామి, మాచర్ల శ్రీనివాస్, పొన్నం శేఖర్, కంటె సందీప్, వాసు, దేవరావు, అన్నం క్రిష్ణ, ఒగేటి సది, గొల్లపల్లి సాగర్, బైరి విజయ్, పల్లె సత్తయ్య తదితరులున్నారు.

## ఎఐటియుసి నాయకులకు ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.




సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి 16వ మహాసభల్లో ఇటీవల నూతనంగా ఎన్నికైన ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కె.స్వామిలకు సిపిఐ, ఎఐటియుసి నాయకులు మద్దెల దినేష్, ఎంఎ.గౌస్, శనిగల శ్రీనివాస్‌లు శాలువాతో సత్కరించి, గజమాలతో సన్మానించారు. గురువారం సాయంత్రం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్

## ముత్తారంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని అన్ని గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్నదమ్ముల ఇండ్లకు అక్కా చెల్లెళ్లు వెళ్లారు. రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి సంబురాలు జరుపుకున్నారు. అక్కల వద్ద తమ్ముళ్లు, అన్నల వద్ద చెల్లెళ్లు ఆశీర్వాదం తీసుకున్నారు. నువ్వు నాకు రక్ష... నేను నీకు రక్ష... మనం దేశానికి రక్ష అంటూ పండుగ వేడుకలు జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమి వేడుకలతో ప్రతి గడపలో సందడి వాతావరణం నెలకొంది.

## మున్సిపల్ చైర్మెన్‌కు రాఖీలు కట్టిన శ్రీసరస్వతి శిశుమందిర్ విద్యార్థినిలు

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

నిర్మల్ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్‌కు గురువారం రోజు ఆదర్శనగర్ శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యార్థినిలు, ఉపాధ్యాయులు రాఖీలు కట్టారు. అలాగే మున్సిపల్ చైర్మెన్‌కు పలువురు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.



# కోరుట్ల వార్త



## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీగగా జరుపుకునే పండుగను అన్న తమ్ముళ్ల అక్క చెల్లెలు ఆనందోత్సవాల మధ్య జరుపుకొని చెల్లెలు అన్నకు, అక్కలు తమ్ముళ్లకు రాఖీలు కట్టి బాధల్లో ఆపదల్లో రక్షగా ఉంటూ అనురాగానికిఒ గుర్తుగా ఉండాలని దీవించారు.

## ఇంటికి చేరిన మృతదేహం

కోరుట్ల, ప్రభాతవార్త




సౌదీ అరేబియాలో పట్టణానికి చెందిన ఆకుల రాజేందర్ అనే వ్యక్తి గత 25రోజుల క్రితం మృతి చెందాడు. కాగా ఆయన మృతదేహం ఇండియన్ ఎంబేసీ, జీడబ్ల్యూఏసీ సహకారంతో జీడబ్ల్యూఏసీ సంస్థ సహకారంతో గురువారం ఇంటికి చేరింది. రాజేందర్ గత 18సంవత్సరాల నుండి సౌదీ అరేబియాల్లోని రియాద్‌లో ఉంటూ కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్‌లో చిన్న టేకేదారుగా పనిచేస్తున్నాడు. రేట్లు సరిగా లేకపోవడం మూలంగా వర్కర్లకు డబ్బులు ఇవ్వలేని పరిస్థితి రావడం, బాకీల కారణంగా ఆగస్టు 5న ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక సంస్థ సభ్యుడు పెప్పీ రాజేందర్‌కు జీడబ్ల్యూఏసీ సభ్యులు మహమ్మద్ ఫరూక్ అబ్దుల్ రఫీక్‌కు తెలిపారు. మృతదేహాన్ని ఇంటికి పంపించేందుకు పూర్తి బాధ్యతలు తీసుకొని మృతదేహాన్ని ఇంటికి చేర్చాడు. గల్ఫ్ కార్మికుల కోసం రూ. 5వందల కోట్లు బడ్జెట్ కేటాయించి గల్ఫ్‌లో చనిపోయిన మృతుల కుటుంబాలకు ఆదుకోవాలని వేదిక సౌదీ శాఖ అధ్యక్షుడు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా జరిగిన రాఖీ పౌర్ణమి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం ప్రజలు



పౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. అక్కచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక ఈ రాఖీ పౌర్ణమి పండుగ చెల్లెలికి,అక్కకి రక్షగా ఉంటూ వారి బాగోగులను చూడటమే అన్నదమ్ముల బాధ్యత అని చాటి చెప్పే పండగ రాఖీ పండుగ ఈ పండుగ సందర్భంగా మండలంలోని రహదారులు జనసంద్రంగా మారాయి.

# జగిత్యాలలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

**-దేవాలయాల్లో భక్తుల రద్దీ**
**-ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి రాఖీ కట్టిన మహిళలు**
**-ఎంపి అర్వింద్‌కు రాఖీ కట్టిన భోగ శ్రావణి**
**-పంచాయతీ సిబ్బందికి రాఖీ కట్టిన సర్పంచ్ శోభారాణి**
**రాఖీ,స్వీట్లు దుకాణాలలో మహిళల సందడి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





అన్నా,చెల్లెల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను జగిత్యాల జిల్లాలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమిని రాఖీ పౌర్ణమిగా జరుపుకుంటూ అన్నా, తముళ్లకు, అక్కా, చెల్లెలు రాఖీ కట్టి,స్వీట్లు తినిపించి మాకు అండగా ఉండాలని కోరుతూ ఆప్యాయతలను పంచుకున్నారు. మాజీ మంత్రి కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ఇంటికి పెద్ద ఎత్తున మహిళలు వెళ్లిరాఖీలు కట్టి స్వీట్లు తినిపించగా మీకు ఏ ఆపద వచ్చిన ఒక సోదరుడిగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్‌కు రాఖీ కట్టారు. పెగడపల్లి మండలం బతికెపల్లి సర్పంచ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి పంచాయతీ సిబ్బందికి, గ్రామస్తులకు రాఖీలు కట్టి తన ఉదారతను చాటుకున్నారు. చిన్నపిల్లలు, పెద్దలు, తమ సోదరీమణులు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. రాఖీ పండుగ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో దేవాలయాల్లో రద్దీ, దుకాణాల వద్దసందడి కనిపించింది. రాఖీ స్వీట్ దుకాణాల వద్ద మహిళలు కొనుగోలు చేయడంతో గొల్లపల్లి రోడ్డు, టవర్ సర్కిల్, పాత బస్టాండ్, కొత్తబస్టాండ్ మార్కెట్ రోడ్డు ప్రాంతాల్లో రద్దీ కనిపించింది.

## డిగ్రీ ప్రవేశాలకు 4వ తేది చివరి అవకాశం

**-డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని వివిధ కోర్సులలో మిగిలిన పరిమితి సీట్లకు ఈ నెల 4వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. విజయలక్ష్మి గురువారం కోరారు. బీఎ ఇంగ్లీష్ మీడియంలో 6సీట్లు, బీకాం సీఎలో 5సీట్లు, బీజడ్‌సీలో 18, బీఎ తెలుగు మీడియంలో 32, ఎంపీసీఎస్‌లో 1సీటు ఖాళీ ఉన్నట్లు వివరించారు. ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులు దోస్త్‌లో 4వ తేదిలోపు రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలన్నారు. సీట్లు పొందతలచిన విద్యార్థిని, విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రేమానురాగాలకు ప్రతీకయిన రక్షా బంధన్ వేడుకలు గురువారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాలలో రక్షా బంధన్ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. రక్షా బంధన్ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ మార్కెండయ ఆలయంలో పద్మశాలి సంఘంకు చెందిన పలువురు భక్తిశ్రద్ధలతో గాయత్రి ధారణ చేశారు. రక్షా బంధన్‌తో అన్నా చెలెళ్లు, అక్కా తమ్ముళ్ల ప్రేమానురాగాలతో మండలంలోని పలు గ్రామాలు బంధువులతో కిటకిటలాడాయి.

## బిజెపి మండల ఉపాధ్యక్షులుగా వెంకటేష్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షులుగా వెంకటేష్‌ను నియమిస్తున్నట్లు బిజెపి చందుర్తి మండల శాఖ అధ్యక్షులు రాకేష్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్య క్షులు వెంకటేష్ మాట్లాడుతూ చాలా కాలంగా పార్టీ అభివృద్ధికి పాటు పడుతూ, పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నందుకు ఉపాధ్యక్ష పదవీ వచ్చిందని అన్నారు. పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి పాటు పడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చిర్రం తిరుపతి, ఐటి సెల్ కన్వీనర్ మేడిశెట్టి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో రాష్ట్ర వ్యవసాయ రంగ ప్రభుత్వ సలహాదారులు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ రంగ సలహాదారులు స్థానిక ఎమ్మెల్యే రమేష్‌బాబు గురువారం దర్శించుకున్నారు. ఆలయంలోకి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. కోడెమొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు కళ్యాణ మండపంలో వేద పండితులు ఆశీర్వచనాలు ఇవ్వగా, ఆలయ ఏఈవో నవీన్ రమేష్‌బాబుకు స్వామివారి తీర్థప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వేములవాడ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు రాజు, రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవిలతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన తుల ఉమా

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన రాచకొండ అంజవ్వ అనే మహిళ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబానికి గురువారం జడ్పి మాజీ చైర్ పర్సన్, బిజెపి రాష్ట్ర నాయకురాలు తుల ఉమా 50 కిలోల బియ్యాన్ని అందజేసి, ఉధారతను చాటుకుంది. నిరుపేద కుటుంబానికి చెందిన అంజమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న తుల ఉమా స్థానిక నాయకులతో బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంబాల శ్రీకాంత్, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, తిరుపతి రెడ్డి, బద్రి, కటకం చంద్రయ్య తదితరులున్నారు.




## గొల్లపల్లిలో ఘనంగా నూలు పౌర్ణమి వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో జంధ్యాల,నూలు పౌర్ణమి వేడుకలు సందర్భంగా సంఘ సభ్యులు అందరూ సత్యనారాయణ చార్యులుచే వేద మంత్రోచ్చారణల మధ్య జంధ్యం ధరించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి మాట్లాడుతూ నూలు పౌర్ణమి ప్రత్యేకించి పద్మశాలీలు నూలుతో వాడికిన జంధ్యం ధరించడం ఆనవాయితీగా వస్తుందని,,గాయత్రి మంత్రోపదేశంతో జంధ్యం ధరించడం వల్ల ఆరోగ్యంతో పాటు అష్టైశ్వర్యాలు కలుగుతాయని. అలాగే భూమి మీద ఉన్న ప్రాణకోటి ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ఈ సందర్భంగా ఆ మార్కాండేయున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు చౌటపల్లి తిరుపతి, అందె లక్ష్మణ్, కోశాధికారి అంకం లింబాద్రి, ఉపాధ్యాక్షులు ఎనగుందల శంకర్, గౌరవాధ్యాక్షులు అంకం భూమయ్య, గాజెంగి సత్తయ్య, సలహాదారులు ధర్మపురి మల్లేశం, గూడుర్ రాజన్న, గుండేటి సత్యనారాయణ, ఎల్లరాజు, సామల వీరస్వామి, కోమాకుల భూమేష్, చౌటపల్లి రమేష్, అంకం లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజిలో రాఖీ వేడుకలు

మల్యాల,ప్రభాతవార్త :



మల్యాల మండల కేంద్రలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాఖీ పండుగ వేడుకలు విద్యార్థులు, లెక్చరర్స్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు,లెక్చరర్స్ రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శివ రామకృష్ణ, లెక్చరర్స్ జి.రచన, శ్రీని వాస్, వై. శ్రీనివాస్, ఎండి నవాబ్ ,పూర్ణి మ, శ్రీకాంత్, కె. శ్రీనివాస్, శ్రీధర్, రాము, బాను, విద్యార్థులు పాల్గొన్నారు.

## జంజిరాల దారణ మహోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో యజ్ఞోపవితం (జంజిరాల) ధారణ మహోత్సవం రామగుండం కార్పొరేషన్ పరిధి యైటింక్లయిన్‌కాలనీ హనుమాన్ దేవాలయంలో గురువారం ఘనంగా జరిగింది. ఆలయ పూజారి సుమంత్ పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకునిచే గాయత్రి మంత్రంతో జపిస్తూ పద్మశాలి కుల బాంధవులకు యజ్ఞోపవిత ధారణ చేశారు. పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దేవనపల్లి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బండారి రాయమల్లు, గౌరవ అధ్యక్షులు గుండేటి ప్రభాకర్, కోటేశ్వర రావు, బూర్ల ప్రభాకర్, రాజేశం, సత్యనారాయణ, బిక్షపతి, మహిళా అధ్యక్షురాలు విజయ చంద్రశేఖర్, కార్యదర్శి కనుకుంట్ల మల్లేశ్వరీతోపాటు అధిక సంఖ్యలో కుల బాంధవులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



రాఖీ పౌర్ణమి(నూలు పౌర్ణమి) సందర్భంగా ఆనవాయితీ ప్రకారం పట్టణంలోని మార్కండేయ ఆలయం నుండి పల్లకి సేవలో మార్కండేయ స్వామి ఊరేగింపుగా మార్కండేయ భక్తి గీతాలు పాడుతూ భజనతో ఓంకేశ్వర ఆలయం వరకు వెళ్ళి ఓంకారేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలను పురోహితులు గురువారం నిర్వహించారు. అనంతరం తిరిగి మార్కండేయ మందిరంకు పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జంధ్యాలు వేసుకోవడం, రాఖీలు బంధన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే 10వ తరగతిలో ఉన్న విద్యలో అత్యధిక ప్రతిభ కనబరిచిన పద్మశాలి విద్యార్థిని విద్యార్థులకు పద్మశాలి పట్టణ అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం జ్ఞాపికలను అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం కుల బాంధవులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన సంఘ కార్యవర్గ సభ్యులు, అన్ని వార్డుల అధ్యక్షుల కార్యవర్గ సభ్యులు, కుల బాంధవులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి ప్రధాన కార్యదర్శి భీమనాతి సత్యనారాయణ, క్యాషియర్ బేతు భాస్కర్, రాష్ట్ర పద్మశాలి నాయకులు సొంబారి ప్రభాకర్, రాయికల్ మున్సిపల్ కమీషనర్ గంగుల సంతోష్‌కుమార్, వద్దెపల్లి శ్రీనివాస్, కట్టకోల శివరాజం, అన్నం నాగరాజు, సంకు ఆనంద్, మానాల రాజారావు, వంగరి ద్విజేందర్, నరేష్, కుల బాంధవులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మాన్ని, సంస్కృతిని రక్షించే బాధ్యత మనందరిపై ఉంది

**-ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సహకార్యవాహ**

**సాయిమధుకర్**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

హిందూ ధర్మాన్ని, సంస్కృతిని రక్షించే బాధ్యత మనందరిపై ఉందని ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సహకార్యవాహ సాయిమధుకర్ తెలిపారు. గురువారం పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో ఆర్‌ఎస్‌ఎస్ శాఖ ఆధ్వర్యంల నిర్వహించిన రక్షాబంధన్ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైన ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సహకార్యవాహ సాయిమధుకర్ మాట్లాడుతూ అగ్ర దేశాలు తమ దేశ అవసరాల కోసం కరోనా వాక్సిన్ తయారు చేసుకున్నాయని మన దేశం ఎన్నో దేశాలకు కరోనా సమయంలో ఉచితంగా వాక్సిన్ సరఫరా చేసిందని సర్వ మానవాళి సురక్షితంగా క్షేమంగా ఉండాలని చూసేది ఒక్క భారతదేశం మాత్రమే అని తెలిపారు. ప్రపంచంలో శాంతి కావాలంటే అది ఒక్క భారత్‌తో మాత్రమే సాధ్యమని అన్ని దేశాలు విశ్వసిస్తున్నా న్నయని తెలిపారు. రక్షాబంధన్ సందర్భంగా ఒకరికొకరు రాఖీలు కట్టుకుని నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనమంతా ఈ దేశానికి ఈ సమాజానికి రక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులు వనునూరి శ్రీనివాస్, విభాగ్



సహకార్యవాహ గోనె భూమయ్య, గుంటుక గంగాధర్, వీర్ల వెంకటేశ్వర్లు, మ్యాదరపు గోపి, తోపారపు నాగయ్య, చిట్యాల బాలయ్య, ఆర్మూర్ పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన జువ్వాడి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన బద్దం అంతయ్య పార్థివ దేహాను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం పరామర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి, కోటగిరి ఆనంద్, మల్లాపూర్ ఎంపిటిసి మల్లయ్య-సత్తమ్మ, నారాయణరెడ్డి, లింగారెడ్డి, నరేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో రాఖీ పౌర్ణమి పండుగ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఉదయం వేళలలో స్నానమాచారించి కొత్త దుస్తులు ధరించి సమీప ఆలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించి జంజారాలు ధరించారు. అనంతరం ప్రతి ఇంటిలో అన్నాచెల్లెళ్ళు, అక్క తమ్ముళ్ళు ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా రాఖీ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు పలువురు మహిళలు రాఖీ కట్టి సోదరభావాన్ని చాటారు. కొందరు మహిళలు దూర ప్రాంతాలకు వాహనాల్లో ప్రయాణించి తమ సోదరులకు రాఖీలు కట్టి సోదరబావాన్ని చూపించారు. కాగా రోడ్లపై రాఖీ దుకాణాలు ప్రజలతో సందడిగా కనిపించగా పలు బస్టాండ్‌లలో ప్రయాణీకుల రద్దీతో జాతరను తలపించాయి.

## రాజగోపాల్‌రెడ్డికి రాఖీ కట్టిన కోడి అరుణ

చండూరు,31ఆగష్టు,(ప్రభాతవార్త):



రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాసులు సతీమణి అరుణ గురువారం రాఖీ కట్టి శుభా కాంక్షలు తెలియజేశారు. రాజగో పాల్‌రెడ్డి మాట్లాడుతూ రాఖీ పండుగ విశిష్టతను, అన్న చెల్లెళ్ల ఆత్మీయ బంధాన్ని గురించి తెలియజేశారు.

## దివంగత కళాకారులకు ఘన నివాళులు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామంలోని కళ వేదికపై గ్రామాభివృద్ధి కమిటీ, గ్రామ పంచాయితీ, కళశక్తి ఆధ్వర్యంలో లలితాకళా సమితి రంగస్థల నట, కవి, గాయకుల ఆధ్వర్యంలో దివంగత కళాకారులకు మాజీ ఎంపిపి రంగస్థల కళాకారుడు కోటగిరి వెంకటస్వామి సమక్షంలో గురువారం ఘనంగా నివాళులరి ్పంచారు. ప్రజాయుద్ధ నౌక కామ్రేడ్ గద్దర్‌తో పాటు, మెట్‌పల్లి, కోరుట్ల ప్రాంత దివంగత కళాకారులకు నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కళాకారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరుమడ్ల వాసి వేముల వెంకటేశానికి డాక్టరేట్

చిట్యాలరూరల్,ఆగస్టు 31 ప్రభాతవార్త



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన వేముల వెంకటేశానికి ఉత్తరప్రదేశ్ మోనాడ్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మోనాడ్ యూనివర్సిటీ భౌతిక శాస్త్రం విభాగంలో ప్రొఫెసర్ డాక్టర్ సతీష్ కుమార్ పర్యవేక్షణలో నానో జింక్ ఆక్సైడ్ తిక్/తిను ఫిలిమ్స్ ఫర్ గ్యాస్ సెన్సింగ్ ఎట్ వారింగ్ ఆపరేటింగ్ టెంపరేచర్స్ ఏకాంప్రహెన్సీవ్ సింథసిస్ అండ్ క్యారక్టరైజేషన్ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధన గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు. ఆయన ప్రస్తుతం నల్గొండ జిల్లాలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. గురువారం మోనాడ్ విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ డాక్టర్ ఘనశ్యామ్ చేతుల మీదుగా వెంకటేశం పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, గ్రామస్తులు, మిత్రులు అభినందించారు.

# మెట్‌పల్లి వార్త

## ఘనంగా నూలు పౌర్ణమి వేడుకలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని బతికపల్లి గ్రామములో పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు జంజురు రాయమల్లు అధ్యక్షతన గురువారం నూలు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ ట్రాలిలో మగ్గంతో గ్రామ కూడళిలో శోభ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటిపర్తి శోభరాణి, ఎంపిటీసీ సభ్యులు చింతకింది అనసూర్య, సంఘం మండల అధ్యక్షులు గాజుల గంగమల్లేశం, అందె వెంకటేశం, సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కమటం లక్ష్మీరాజం, కోశాధికారి తుమ్మ సత్తయ్య, ఉపాధ్యక్షులు పెంట మల్లేశం, కమటం కొమురయ్య, కార్యదర్శి పెంట నరేందర్, సంయుక్త కార్యదర్శి వల్లాల వెంకటేశం, నాయకులు కమటం మల్లయ్య, బింగి తిరుపతి, గుర్రం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## 105 రాఖీలను చెట్లకు కట్టిన చిన్నారి

**-ప్రకృతిపై ప్రేమను చాటుకున్న బ్లెస్సీ**

కోనరావుపేట,ప్రభాతవార్త



చెట్లకు కూడా ప్రాణం ఉంటుందనీ, తమను చివరి వరకు స్వచ్ఛమైనా గాలిని అందిస్తూ,మానవ మనుగడను కాపాడుతున్న చెట్లకు సైతం రాఖీలు కట్టి బంధాన్ని ఏర్పాటు చేసుకున్న చిన్నారిని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు.,చిన్నారి నుంచి ప్రకృతి పై మారాంతో చెట్ల పెంకం,రాలిపోయిన విత్తనాలతో మట్టితో బంతులను తయారు చేసి, అడవిలో విడిచిపెట్టింది. పర్యావరణాన్ని కాపాడేందుకు పేపర్ ప్లేట్స్‌ను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేసింది. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన డొబ్బల బ్లెస్సీ ప్రైవేట్ పాఠశాలలో నాల్గొవ తరగతి చదువుతోంది. గురువారం రాఖీ పండుగాను పురస్కరించుకొని 105 రాఖీలు తయారు చేసి, చెట్లకు కట్టింది. గ్రామ శివారులో రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లకు, ఇంటి పరిసరాల ఉన్న చెట్లకు రాఖీలు కట్టి, తన ప్రకృతి పై ఉన్న ప్రేమను చాటుకుంది. ప్రకృతి పరిరక్షణ కోసం చేస్తున్న సేవలతో పాటు మనుషుల మాదిరిగానే చెట్లకు ప్రేమను పంచుతున్నా చిన్నారి బ్లెస్సీని పలువురు అభినందించారు. గతంలో తన పుట్టిన రోజును సందర్భంగా బ్లెస్సీ మొక్కలను పెంచడంతో స్పందించిన ఎంపీ సంతోష్‌కుమార్ స్వయంగా పిలిచి అభినందించారు.

## గంగారంలో పౌర హక్కుల దినోత్సవం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్లో స్థానిక తహసీల్దార్ జహీద్ పాషా ఆదేశాల మేరకు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ వైశాలి మాట్లాడుతూ గ్రామంలో కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండాలని రెండు గ్లాసుల పద్ధతి విడనాడాలని సూచించారు. ఎవరైనా కుల వివక్షకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో దళితులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

తుంగతుర్తి 31 ప్రభాతవార్త



కార్మికుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణగౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే కార్మికులకు హక్కులు కలిగాయని అన్నారు. గత పాలకులు కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ ప్రమాదవశాత్తు ఎవరైన కార్మికుడు మరణిస్తే రూ.6 లక్షల 30 వేలు ప్రమాద భీమా కల్పించిన ఘనత కెసిఆర్‌కి దక్కిందన్నారు. సెప్టెంబర్ 1న మండల కేంద్రంలో జరిగే ర్యాలీకి భవన కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బిఆర్ఎస్‌కెవి మండల ఉపాధ్యక్షులు తూము వెంకన్న భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొంకూరి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు కూరపాటి సోమేష్, కుంభం మహేష్, రాజేష్, జనార్ధన్, నాగయ్య, ముత్తయ్య, వీరస్వామి, రామచంద్రు, జయమ్మ, రమణమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీలకు రీ షెడ్యూల్ ప్రకటించాలి

తిరుమలగిరి 31 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్ల కొరకు కోర్టు కేసులో ఉన్న స్టే సుప్రీంకోర్టు తొలగించినందున వెంటనే రీ షెడ్యూల్ ప్రకటించాలని టిఎస్ యుటిఎఫ్ తిరుమలగిరి మండల అధ్యక్షుడు చల్లగుండ సోమయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బదిలీల ప్రమోషన్లలో పారదర్శకత పాటించాలని ఎన్నికల షెడ్యూల్ కన్న ముందే బదిలీలు జరపాలని కోరారు. రేపు జరగబోయే ఇందిరా పార్కు వద్ద మహా ధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

## న్యాయవాదులపై భౌతిక దాడులు అమానుషం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు 31 ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా న్యాయవాదులపై భౌతిక దాడులకు పాల్పడటం, హత్యలు గావించడం దారుణమని బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు అన్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని ఒక న్యాయవాదిని తన ఛాంబర్‌లో ప్రత్యర్థులు తుపాకీతో కాల్చి దారుణంగా హత్య కావించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ అందుకు నిరసనగా గురువారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులజోలికి వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. తనను నమ్ముకున్న తన క్లయింట్ పట్ల నిజాయితీగా కేసులు వాదిస్తున్న న్యాయవాదులపై ప్రతివాదులు భౌతిక దాడులకు పాల్పడటం, హత్యలు చేయడం అమానుషమన్నారు. న్యాయవాదుల రక్షణ కొరకు న్యాయవాదులు రక్షణ చట్టాన్ని రూపొందించివెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌లకున్యాయవాదులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చనగాని యాదగిరి, చల్లా కృష్ణయ్య, జక్కుల వీరయ్య, ఒట్టికూటి అంజయ్య, ఎం.ఎస్.రాఘవరావు, ఉదారి యాదగిరి, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, మద్దుల నాగేశ్వరరావు, బెల్లంకొండ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరిక

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 31:

ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని జెడిపీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి స్వగ్రామమైన అనుములలో 7,8 వార్డులకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ ప్రసాద్‌నాయక్, దోరేపల్లి వెంకటేశ్వర్లు, బాబోద్దీన్, రావుల లింగయ్య, మాతంగి కాశయ్య, జింకల ప్రసాద్, పిల్లి నాగరాజు, వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బోనాల పండుగ

నేరేడుచర్లటౌన్ ఆగస్టు 31 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని నర్సయ్య గూడెం 5వ వార్డులో గురువారం బోనాల పండుగను అత్యంత వైభవంగా సాంప్రదాయసిద్ధంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మకు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకోవడంతో పండగ వాతావరణం నెలకొంది. బోనాల సందర్భంగా బంధువులు, మిత్రులు రావడంతో నర్సయ్యగూడెంలో వీధులన్నీ కోలాహలంగా కనిపించాయి. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ అలక సరిత, నాయకులు కంపసాటి అంజయ్య, కొప్పు లక్ష్మీనారాయణ, రాంరెడ్డి, మలిగిరెడ్డి సైదిరెడ్డి, దుర్గారావు, బూజునూరు సైదిరెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, శ్రీను, నవీన్, కృష్ణయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలు చేస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

### - రూ.7లక్షల 50 వేలు నగదు స్వాధీనం

మేళ్లచెరువు ఆగస్టు 31 ప్రభాతవార్త



స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల కోదాడలో బెల్లంకొండ రాము ఇంటిలో అర్ధరాత్రి రూ.9లక్షల 50వేలు దోచుకున్న దొంగను కోదాడ ఎల్‌ఐసి ఆఫీస్ ప్రాంతంలో నేడు పోలీసులు పట్టుకున్నారని, అతని వద్ద నుంచి రూ.7లక్షల 50 వేల నగదు, తాళాలు పగలకొట్టే వస్తువులు స్వాధీనం చేసుకొని నేరస్థులైన గుబిలి సుబ్రహ్మణ్యంను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని ఎస్పీతెలిపారు. ఈ నేరస్థుడు కృష్ణా జిల్లా పెదకొండూరుకు చెందిన వ్యక్తి. ఇతను 15 సంవత్సరాల నుండి దొంగతనాలు చేస్తున్నాడని, ఇతనిపై ఏపిలో 45 కేసులు ఉన్నాయని వివరించారు. చాకచక్యంగా దొంగను పట్టుకున్న కోదాడటౌన్ సిఐ రాము, ఎస్ఐ రామానుజనాయుడు, యాదవేంద్రారెడ్డితోపాటు పలువురు పోలీసులను ఎస్పీ అభినందించి రివార్డ్ అందజేశారు. ఈ సమావేశంలో పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## కోనరావుపేటలో ఘనంగా రాఖీ పండుగ

కోనరావుపేట,ప్రభాతవార్త



అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతికగా నిలిచిన రాఖీ పండుగా కోనరావుపేట మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. గురువారం ఉదయాన్నే ఆడపడుచులు అన్నా,తమ్ముళ్లకు రాఖీలు కట్టేందుకు గ్రామాలకు చేరుకోవడంతో పండగా వాతావరణం నెలకొంది. కొత్త బట్టలు ధరించి, చెల్లెలు,అక్కలు తమ్ముళ్లకు,అన్నలకు రాఖీలు కట్టి,రక్త సంబంధాన్ని చాటుకున్నారు. ఆపద సమయంలో అక్కలకు,చెల్లెలకు అండగా నిలువాలని ఆశీర్వదించారు. దీంతో ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యులతో సంబురంగా పండుగాను జరుపుకున్నారు.ఈ సంబరాల్లో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ తన సోదరులకు రాఖీ కట్టగా, ఎంపీపీ చంద్రయ్యకు తన సోదరి రాఖీ కట్టగా, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్యకు తన సోదరి, సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపు పర్శరాములు తన సోదరి రాఖీలు కట్టి శుభకాంక్షలు తెలుపుకున్నారు.

## ఘనంగా మార్కండేయ శోభ యాత్ర

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలో మార్కండేయ శోభ యాత్ర ఘనంగా నిర్వహించారు. గురువారం నూలు పౌర్ణమి సందర్భంగా మార్కండేయ ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జంజిర ధరణ నిర్వహించారు.సాయంత్రం 6గంటలకు మార్కండేయ ఆలయం నుండి పాత బస్టాండ్ వరకు శోభ యాత్రను ఘనంగా నిర్వహించారు. పిల్లల నృత్య ప్రదర్శనతో అలరించారు. మగ్గంపై శాలువ నేసి నేతన్నకు వేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యాక్షుడు లగిశెట్టి శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ,పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ,బొల్లి రాంమోహన్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా యజ్ఞోపవీత ధారణ

కట్టంగూర్, ఆగస్టు 31 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని పద్మశాలికాలనీలో గురువారం జంధ్యాల పౌర్ణమిని పురస్కరించుకొని స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో యజ్ఞోపవీతధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పద్మశాలి సంఘం యువనేత గోశిక అంజన్‌కుమార్ మాట్లాడుతూ సంవత్సరంలో గాయత్రిలోపం జరిగినా అనుష్ఠాన లోపాలేమైన ఉన్నా వాటికి ప్రాయశ్చిత్తం చేసి నూతన యజ్ఞోపవీత ధారణ చేసుకోవడం అనాధిగా వస్తున్న ఆచారమన్నారు. ఈకార్యక్రమంలో అర్చకులు రామడుగు శ్రీనివాసశర్మ, రాపోలు మల్లయ్య, గంజి వెంకటేశం, నల్ల పాండరి, ముశం ఉమేష్, గంజి గంగయ్య, గోశిక ఉమాపతి, శంకరయ్య, దేవులపల్లి శాంతికుమార్, శ్రీను, ప్రసాద్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి

- అంబేద్కర్ సార్ మా మొర ఆలకించండి - అన్నయ్యలు మాకు అండగా నిలువండి
- జగిత్యాలలో ఎఎన్ఎంలు వినూత్న రీతిలో రాఖీలు కట్టి నిరసన






**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని,మహిళలమని చూడకుండా,మా డిమాండ్ల పరిష్కారానికి చొరవ చూపడం లేదు సార్,మీరే మాకు పెద్ద దిక్కు,మా సమస్యను పరిష్కరించాలని,కోరుతూ కాంట్రాక్టు ఎఎన్ఎంలు అంబేద్కర్ విగ్రహానికి రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ కట్టి,తమ గోడు వెళ్లబోసుకున్నారు.అంబేద్కర్ సార్ మేము గత 16 ఏళ్లుగా గ్రామాల్లో,పట్టణాల్లో ప్రజలకు వైద్య సేవలందిస్తూ చాలీచాలని జీతాలతో బతుకు బండి లాగిస్తున్న కాంట్రాక్టు,సెకండ్ ఎఎన్ఎంలము,మా ఉద్యోగాలను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని 16 రోజులుగా సమ్మె చేస్తూ వివిధ రకాలుగా నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదు,ఇక మీరైన మా మొర ఆలకించండంటూ తెలంగాణ ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ ఆధ్వర్యంలో గురువారం ఎఎన్ఎంలు రాఖీ కట్టి జగిత్యాలలో వినూత్న నిరసన తెలిపారు.ఆర్డీవో కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న శిబిరం నుండి ఎఎన్ఎంలు ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తాకు చేరుకొని మాకు న్యాయం జరగాలని చౌరస్తాలో బైక్‌పై వెళ్తున్న బ్రదర్స్,ఆటో ఆత్మీయులు,పోలీస్ అన్నలు,బస్సు ను నడిపే డ్రైవర్స్ పెద్ద అన్నలు,పాత్రికేయ సోదరులకు,యాచకులకు రాఖీలు కట్టి మీ అక్క,చెల్లెళ్లకు అండగా నిలవాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా మధురిమ మాట్లాడుతూ రాఖీ పండుగను ఇళ్లల్లో అన్న,తమ్ముళ్ల ఆత్మీయతను పంచుకుంటూ రాఖీ కట్టి జరుపుకునే వారమని,కేసీఆర్ పుణ్యమా అని రోడ్డెక్కి మా సోదరులకు రాఖీ కట్టే పరిస్థితి తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.పండుగలను కుటుంబ సభ్యులతో ఇంట్లో జరుపుకోలేని పరిస్థితిలో ఉన్నామని వాపోయారు.సమ్మె చేస్తున్న ఎఎన్ఎంలకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులను అధికారుల ద్వారా పంపించిందని వాటిని వెనక్కి తీసుకోవాలని మధురిమ డిమాండ్ చేశారు.ఎలాంటి ఆంక్షలు,వ్రాత పరీక్ష లేకుండా,జులైలో విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసి మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని,అంత వరకు సమ్మె విరమించేది లేదన్నారు.మా అనుభవాలను పరిగణలోకి తీసుకొని రెగ్యులర్ చేసి,ఇంకా ఖాళీలుంటే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేసుకోవాలని ఈ విషయంలో సంబంధిత శాఖ మంత్రి చొరవ చూపాలని మధురిమ కోరారు. ఈ కార్యక్రమంలో మాదేశి శిరీష, జమున, పి.శిరీష, పద్మ, స్వరూప, సంధ్య, సౌజన్య, పుష్పలత, సుమలత, జ్యోతి, గణిత, వజ్రమ్మ, వనిత, రాజశ్రీ, మధులత, రాజేశ్వరి, రాణి, గోదావరి, లక్ష్మికాంత, తదితరులు పాల్గొన్నారు.

# రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త:** రాఖీపండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నివాసంలో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంతో పాటు క్యాంపు కార్యాలయంలో మహిళలు వచ్చి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాఖీ పండుగ ద్వారా సోదరి సోదరుల ఆత్మీయ అనుబంధం వెల్లివిరుస్తుందని ఆయన అన్నారు. రాఖీలు కట్టిన వారిలో మహిళా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముస్లిం మైనార్టీ మహిళలు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కానుకలు అందించారు.

# రిజర్వాయర్‌కు చెన్నమనేని రాజేశ్వర్‌రావు పేరు



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సీనియర్ రాజకీయవేత్త, దివంగత చెన్నమనేని రాజేశ్వరరావు శత జయంతి సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్యాకేజీ 9 (మల్కపేట రిజర్వాయర్‌తో పాటు దాని పరిధిలోని కాల్వలకు మిడ్ మానేరు నుంచి అప్పర్ మానేరు దాక) చెన్నమనేని రాజేశ్వర్‌రావు పేరు పెడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఆయన సామాజిక సేవను గుర్తిస్తూ సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గాల పరిధిలో సాగునీరు, తాగునీరు అందిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్యాకేజీ 9కి సీఎం కేసీఆర్ చెన్నమనేని రాజేశ్వర్‌రావు పేరు పెట్టారు. ఈ సందర్భంగా చెన్నమనేని రాజేశ్వర్‌రావు సామాజిక సేవలను సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడుగా తెలంగాణ మొదటితరం రాజకీయవేత్తగా, నిరంతరం ప్రజల కోసం పోరాడిన గొప్ప నేత చెన్నమనేని రాజేశ్వర్‌రావు అని కొనియాడారు.

# ఓబులాపూర్‌లో గండి వీరభద్ర స్వామి ఆలయ పరిశీలన

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో అతి పురాతనమైన శ్రీ గండి వీరభద్ర స్వామి దేవాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని స్థానిక సర్పంచ్ చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ కు విజ్ఞప్తి చేయగా ఆయన స్పందించి ఆలయానికి రూ. 10 లక్షల నిధుల మంజూరు కి తిరుమల తిరుపతి దేవస్థానంకు ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం కు చెందిన పర్యవేక్షకులు రంగనాథం ఓబులాపూర్ లోని గండి వీరభద్ర స్వామి ఆలయాన్ని పరిశీలనకు వచ్చారు. ఆలయ అభివృద్ధికి చేపట్టవలసిన నిర్మాణ పనులు పై నివేదిక తయారు చేస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొన్నం సరోజ మల్లేశం, నాయకులు అనిల్ రెడ్డి, పొన్నం రాజు, అంకయ్య, శ్రీనివాస్, మనోహర్, పెద్ద మల్లేశం పాల్గొన్నారు.



# ఘనంగా రాఖీ వేడుకలు



**తిమ్మాపూర్ ప్రభాత వార్త:** మండల కేంద్రంలో గల మహాత్మనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం రాఖీవేడుకలు ఘనంగా జరిగాయి.నియోజక వర్గంలోని మహిళలు అందరూ రాష్ట్రసాంస్కృతిక సారథి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గారిని క్యాంపు కార్యాలయంలో ,ప్రజాప్రతినిధులు, ఆడబిడ్డలు అందరూ కలిసి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

# భగినీ నివేధిత బాలికల ఆవాసం,గీత విద్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ కేంద్రంలోని భగిని నివేధిత బాలికల ఆవాసం గీత విద్యాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా విద్యార్థినులతో రాఖీలు కట్టించుకున్న బీజేపి నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ చిలకమర్రి మదన్మోహన్.అనంతరం విద్యార్థినిలతో బీజెపి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మీరు నాకు రక్ష,సంస్కృతి రక్ష అని,రక్తసంబంధం ఉన్నా లేకున్నా జరుపుకునే పండుగ రాఖీ పౌర్ణమి పండుగ అని తెలపడం జరిగింది.అనంతరం విద్యార్థినుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని ఎలాంటి సమస్యలు వున్న నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని విద్యార్థినిలకు భరోసా ఇచ్చిన బిజెపి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి.అనంతరం నోట్స్ బుక్స్, పెన్నులు,స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు మల్లేశం,బిజెపి నాయకులు కోల నారాయణ,పులి శ్రీధర్,అఖిల్,రాజు,వంశీ,బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు రాఖీ కట్టిన ఎంపిటిసి

**ముత్తారం, ప్రభాతవార్త:** రాఖీ పౌర్ణమి సందర్భంగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు అడవి శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ రాఖీ కట్టారు. మంథనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును అడవి శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఎంపిటిసి రాఖీ కట్టి పండగ శుభాకాంక్షలు తెలిపారు.



# రాఘవపేట గ్రామస్థులకు సైకిల్ తొక్కడం కలిగే ప్రయోజనాలపై అవగాహన

- అవగాహన కలిగించిన వాల్గొట్ కిషన్



**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మల్లాపూర్ మండలంలోని రాఘవపేట్ గ్రామస్థులకు ఖానాపూర్ సైక్లింగ్ క్లబ్ ఫౌండర్ వాల్గొట్ కిషన్ నిర్మల్ జిల్లా ఖానాపూర్ నుండి సైకిల్ తొక్కుతూ వచ్చి సైకిల్ తొక్కడం వలన కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సైకిల్ తొక్కడం వలన స్థూలకాయం రాదని, బిపి, చక్కెర వ్యాధులు అదుపులో ఉంటాయని, రోజంత చురుకుగా ఉంటారాని, వాతావరణ కాలుష్యంను తగ్గించవచ్చని తెలిపారు. రోజురోజుకు తరిగిపోతున్న పెట్రోనిక్షేపాలను కాపాడుకోవచ్చని సైక్లిస్టులకు ఎలాంటి జరిమానాలు ఉండవని, భవిష్యత్‌లో అందరూ సైకిళ్ళు తొక్కాల్సి ఉందేనని వివరించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సైక్లింగ్ క్లబ్ కన్వీనర్ శ్రీరాముల వేణుగోపాల్, రాఘవపేట్ సర్పంచ్ నత్తి నర్సయ్య, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు మద్దెల నారాయణ, ఎడ్ల శ్రీను, బండారి నర్సింహరావు, సైక్లిస్టులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.




# పిల్లల రక్షణ హోమ్స్‌లలో ఘనంగా రక్షాబంధన్

**- పిల్లలందరూ సంతోషంగా ఉండాలి: జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలసదానం, శిశు గృహ, సంక్షేమ ట్రస్ట్ హోమ్స్‌లలో పిల్లలందరూ జిల్లా సంక్షేమ అధికారి సరస్వతికి, అధికారులకు రాఖీలు కట్టి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి మాట్లాడుతూ.. పిల్లలందరూ కూడా సంతోషంగా అందరి పిల్లలగానే ఉండాలని గురువారం రక్షా బంధన్ కార్యక్రమం హోమ్స్‌లో జరుపుకున్నాం అని అన్నారు. పిల్లలందరూ సంతోషంగా ఉండి మంచి ఉన్నత స్థానంలో ఉండాలని అన్నారు. పిల్లలకు అందాల్సిన వసతులు అన్ని అందుతున్నాయా అని ఆరా తీశారు. పిల్లల రక్షణ పట్ల అందరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీఓ శాంత, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్‌కో ఆర్డినేటర్ సంపత్, బాలసధానము సూపరిండెంట్ సంతోషిని, హోమ్స్ సిబ్బంది, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయంలో సీఎం కేసీఆర్ కటౌట్‌కి రాఖీ కట్టిన విద్యార్థులు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** స్థానిక జిల్లా గ్రంథాలయంలో ఆడపడుచులకు అత్యంత ఇష్టమైన రాఖీ పండుగను పురస్కరించుకుని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ కటౌట్‌కి విద్యార్థులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. కేసీఆర్ మా మహిళలకు వరంగా అనేక నోటిఫికేషన్‌లు జారీ చేస్తూ మా అందరికీ వారాల జల్లులు ఉద్యోగ నోటిఫికేషన్‌ల రూపంలో ఇస్తూ, ప్రశాంతంగా చదువుకునేందుకు గ్రంథాలయాల్లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ, వారిని ఒక తండ్రిలా భావించి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్‌కి, సిబ్బందికి కూడా విద్యార్థులు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పొన్నం అనిల్ కుమార్ మాట్లాడుతూ.. రాబోవు రోజుల్లో విద్యార్థులకు సబ్బండ వర్గాలకు సహాయం చేస్తున్న మంత్రి గంగుల కమలాకర్‌ని గెలిపించాలని, కేసీఆర్ ప్రభుత్వానికి మహిళలు అంతా మద్దతు తెల్పి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ సరిత, మల్లయ్య, సోమిరెడ్డి, నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో యువకులు చేరికలు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని ఉత్తర తెలంగాణ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో కరీంనగర్ నియోజకవర్గంలోని గోపాల్‌పూర్ గ్రామానికి సంబంధించిన యువకులు కరీంనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి జోజిరెడ్డి, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధన కొరకు నిరంతరం కృషి చేయాలని, ప్రజలకు సేవలు అందించాలని, జరగబోయే శాసనసభ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని యువకులకు తెలిపారు. బి.ప్రేమ్‌కుమార్, బి.గణేష్, కే.ఈశ్వర్, బి.అభిలాష్, మనోజ్, ముఖేష్, గణేష్, కే.వంశీ, బి.వంశీ, సాగర్, కే.నరేష్ తదితరులు 22 మంది చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల విజయ్‌కుమార్, పెద్దెల్లి శేఖర్, చొప్పదండి నియోజకవర్గ ఫార్వర్డ్ బ్లాక్ కన్వీనర్, అతికం రాజశేఖర్, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# బీసీ డిక్లరేషన్ చైర్మన్‌గా పొన్నం నియామకం పార్టీకి మరింత బలం

**- జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** పొన్నం నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టీపీసీసీకి కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఇందిరా చౌక్‌లో బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేతకి సరైన పదవి దక్కిందని, గతంలో స్వరాష్ట్ర సాధనకి పొన్నం అలుపెరుగని కృషి చేస్తాడని, ఉమ్మడి రాష్ట్ర ఎంపీల ఫోరం కన్వీనర్‌గా పని చేసిన పొన్నం ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రజల గొంతుకై అనునిత్యం ప్రజల్లో ఉండటమే ఆయన నియామకానికి గుర్తింపని పేర్కొన్నారు. 56 శాతం జనాభా కలిగిన బీసీలకి కాంగ్రెస్ పార్టీతో మాత్రమే న్యాయం జరుగుతుందని, అందులో భాగంగానే మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌ని ఏఐసీసీ, టీపీసీసీ రాష్ట్ర బీసీ డిక్లరేషన్ చైర్మన్‌గా నియమించి పొన్నంని గుర్తించిందని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం తథ్యమని, పొన్నం ప్రభాకర్ అనుభవం పార్టీ పటిష్టతకు మరింత బలం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మకర్‌రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షులు పడాల రాహుల్, చర్ల పద్మ, రహమత్ హుస్సేన్, అనుబంధ సంఘాల అధ్యక్షులు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, ఎండి.తాజ్, శ్రవణ్ నాయక్, కొరివి అరుణ్‌కుమార్, మల్యాల సుజిత్‌కుమార్, అబ్దుల్ రెహమాన్, సిరాజ్ హుస్సేన్, లింగంపల్లి బాబు, తాళ్లపల్లి సంపత్‌కుమార్ గౌడ్, గుండాటి శ్రీనివాస్ గౌడ్, దన్నా సింగ్, నిహాల్ అహ్మద్, నూనె గోపాల్‌రెడ్డి, హైమద్, వరదాల లింగమూర్తి, కుంభాల రాజ్‌కుమార్, భారీ, మెతుకు కాంతయ్య, మాలోతు మహాలక్ష్మి, నాగుల సతీష్, అమీర్, ఇమ్రాన్, షహిన్నా, మామిడి సత్యనారాయణరెడ్డి, కీర్తికుమార్, అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ బంధానికి ప్రతీక రక్షా బంధన్

**- నగర ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మేయర్**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఆధునిక యుగంలో ఆత్మీయత పంచుతూ తోబుట్టువుల బంధాన్ని శాశ్వతంగా నిలిపేది రాఖీ పండుగ అని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నగర సోదరీమణులకు ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా నగరంలోని 33వ డివిజన్ భగత్ నగర్‌లో మేయర్ యాదగిరి సునీల్‌రావుకు ఆయన నివాసంలో అక్క సుధీర రాఖీ కట్టారు. అనంతరం మేయర్ యాదగిరి అపర్ణ సునీల్‌రావు ఇంటి ఆడపడుచుకు సాంప్రదాయం ప్రకారం చీరను కానుకగా అందించి ఆశీస్సులు తీసుకున్నారు. మరో వైపు కార్పొరేటర్ జి.మాధవి సునీల్‌రావుకు తన నివాసంలోనే రాఖీ కట్టి, స్వీట్ తినిపించారు. అనంతరం మేయర్ సునీల్‌రావు దంపతులు కార్పొరేటర్ మాధవికి చీరను కానుగా అందించారు. అంతే కాకుండా క్యాంపు కార్యాలయంలో బ్రహ్మకుమారీలు, డివిజన్ మహిళలు కూడా రాఖీ కట్టారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ.. సోదరి సోదరుల ఆత్మీయతకు ప్రతీక రక్షా బంధన్ అని, తోబుట్టువులు బంధాన్ని రాఖీ పండుగ శాశ్వతంగా నిలుస్తుందన్నారు. ఈ రాఖీ పర్వదినాన ప్రజలందరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# మానకొండూర్‌లో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

**- జివిఆర్‌కు రాఖీ కట్టిన అక్కలు,చెల్లెలు**



**మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 31 :** మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలను అన్నచెల్లెలు, అక్క తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలను ఆప్యాయతను తెలిపే రక్షాబంధన్ వేడుకలను ప్రతి ఇంటింటా ఘనంగా జరుపుకున్నారు. మానకొండూర్ మండల కేంద్రంలో సుడాచైర్మన్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, సోదరుడు రఘునందన్‌రావుకు వారి అక్కలు, చెల్లెలు ప్రేమతో రాఖీ కట్టారు.

# యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో రూ.4లక్షల భామ నగదు అందజేత

**మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 31 :** మండల పరిధిలోని వెల్ది గ్రామానికి చెందిన ఎనగంటి సంతోష, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రాపాక అమృత వెల్ది యూనియన్ బ్యాంకులో రూ.436రూపాయలతో ప్రధానమంత్రి జీవనజ్యోతియోజన భీమ చేసుకున్నారు. ఇద్దరు ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందారు. యూనియన్ బ్యాంకు ఖాతాదారులకు ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన భీమ ద్వారా మంజూరైన 4లక్షల రూపాయల నగదును మృతిచెందిన ఒక్కొక్కరి కుటుంబ సభ్యులకు రూ.2లక్షల రూపాయల నగదు గ్రామ సర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్ చేతుల మీదుగా భీమా నగదును అందజేసినట్లు యూనియన్ బ్యాంకు మేనేజర్ సుధాకర్ గురువారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న భీమాను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంకు మేనేజర్ సుధాకర్ కోరారు. భీమా ద్వారా 2లక్షల నగదును మృతుల కుటుంబాల నామినికి యూనియన్ బ్యాంకువారు అందజేయడంతో బాధిత కుటుంబ సభ్యులు యూనియన్ బ్యాంకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ సాయిశివ, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# కాలనీలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సోదర సోదరీమణుల మధ్య ప్రేమ ఆప్యాయతలకు చిహ్నంగా నిలిచే రాఖీ పండుగను యైటింక్లయిన్‌కాలనీ ప్రజలు గురువారం ఆనందోత్సవాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. సుదూర ప్రాంతాలలో ఉన్న సోదరీ మణులు తమ పుట్టినిల్లుకు వచ్చి అన్నదమ్ముళకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. యువతీ యువకుల సందడితో పండగ వాతావరణం నెలకొంది. రాఖీ పౌర్ణమి సందర్భంగా స్వీట్స్ స్టాల్స్, ఫ్యాన్సీ షాపులు, వస్త్ర దుకాణాలు కొనుగోలుదారులతో సందడిగా కనిపించాయి.



# లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడిగా ఎడవెల్లి భాస్కర్‌రెడ్డి

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎడవెల్లి భాస్కర్‌రెడ్డిని గురువారం రోజున జరిగిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు లయన్స్ క్లబ్ జిల్లా నాయకులు తెలిపారు. కార్యదర్శిగా ఆకవరంమరం శివప్రసాద్, కోశాధికారిగా ఏలేటి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా కనపర్తి సత్యం, జంగ వెంకటరమణారెడ్డి, సహాయ కార్యదర్శిగా గంప చంద్రశేఖర్, మెంబర్‌షిప్ అధ్యక్షులుగా శేషం నర్సింహాచారిలను ఎనుకున్నట్లు వారు తెలిపారు. కోహెడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల లయన్స్ క్లబ్‌ను ఏర్పాటుచేసినట్లు పాల్గొన్న లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ సెక్రటరీ మంద వెంకటరమణారెడ్డి, జోన్ చైర్మన్ దొమ్మాట జగన్‌రెడ్డి, రావికంటి కృష్ణ కిషోర్, కోహెడ మండల అధ్యక్షులు పొన్నాల లక్ష్మణ్, లయన్ మెంబర్స్ భీమ్‌రెడ్డి రాజిరెడ్డి, సంజీవరెడ్డిలు తెలిపారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రాజేశ్వర్ రావు జయంతి

**రుద్రంగి, ప్రభాత వార్త:**



రుద్రంగి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే, సాయుధ పోరాట యోధుడు చెన్నమనేని రాజేశ్వర్ రావు శత జయంతి వేడుకలు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో గురువారం రుద్రంగి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎంపిపి గంగం స్వరూపరాణి, జడ్పిటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాంలు ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... చెన్నమనేని రాజేశ్వర రావు మాట్లాడుతూ.... చెన్నమనేని రాజేశ్వర్ రావు సాయుధ పోరాట యోధుడిగా, రైతు సంఘం నేతగా, శాసన సభ్యత్వంతో పాటుగా వివిధ పదవుల్లో పాలనా దక్షత, నిస్వార్థ సేవ, పోరాటాల స్ఫూర్తిని భావితరాలకు పంచిన మహానుభావుడన్నారు. ఏడు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎందరికో మార్గదర్శిగా నిలిచారన్నారు. 93 ఏండ్ల జీవితంలో ఏడు దశాబ్ధాల పాటు రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారన్నారు. చెన్నమనేని రాజేశ్వర్ రావు కృషితోనే నేడు మెట్ట ప్రాంతంమైన వేములవాడ నియోజకవర్గంలోని సాగు నీరు అందుతుం దన్నారు. మల్కపేట రిజర్వాయర్ కు చెన్నమనేని రాజేశ్వర్ రావు పేరు పెడుతూ సిఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం అభినంద`నీయమన్నారు. అలాగే ఆయన కుమారుడు ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు కూడా తండ్రి రాజేశ్వర్ రావు కన్న కలల్ని సాకారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు జమీల బేగం, నాయకులు గంగం మహేష్, కొమురె శంకర్, మంచె రాజేశం, చెప్యాల గణేష్, కాదాసు లక్ష్మణ్, దుబ్బ రవి, దాసరి గంగారాజం, దయ్యాల నారాయణ, తలారి నర్సయ్య, గొల్లెం నర్సింగ్, అల్లూరి గంగారెడ్డి, మోతే నర్సయ్య, కర్ణవత్తుల దేవేందర్, పూదరి శ్రీనివాస్, తర్రె గంగారెడ్డి, సింగారావు గంగాధర్, సింగరావు, గంగారెడ్డి, నరేష్, కుమార్, రాజేష్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగాపూర్ లో వైభవంగా అయ్యప్ప విగ్రహ ప్రతిష్ట

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో శ్రీ పాదుక పీఠం సహకారంతో వేద పండితుడు దండం రాజు ఫణీంద్ర రావు ఆధ్వర్యంలో అయ్యప్ప ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా గురువారం వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య వైభవంగా వందలాది మంది గ్రామస్థుల మధ్య విగ్రహ ప్రతిష్ట జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, పంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.

**- ప్రతిష్టకు హాజరైన ఎమ్మెల్యే ఈటల**

మండలంలోని నర్సింగాపూర్ లో గత మూడు రోజులుగా జరుగుతున్న ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గురువారం అయ్యప్ప ప్రతిష్ట జరిగింది. తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే ఈటల ప్రతిష్ట మహోత్సవంనకు హాజరై పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించగా అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు.

**- ఎమ్మెల్యేకు సన్మానం**

ఈ సందర్భంగా పండితుడు ఫణీంద్ర రావు ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జిల్లా బిజెపి నేతలు మడుగూరి సమ్మిరెడ్డి, మారం తిరుపతి రెడ్డి, మోటం వెంకటేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంజీరాల పౌర్ణమి వేడుకలు

**రుద్రంగి, ప్రభాత వార్త:**

రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయంలో గురువారం జంజీరాల పౌర్ణమి సందర్భంగా మార్కండేయ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మశాలి సంఘ సభ్యులచే నూతన జంజరోపవీతము, పూజా కార్యక్రమం, అభిషేకం, ధ్వజ స్థంభం పతాక అవరోహణ చేశారు. ప్రతి సంవత్సరం లాగా చేనేత మగ్గంపై వస్త్రం నేస్తూ శోభ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... నూలు పున్నం అనగా దారం పుట్టిన రోజు కావున యావత్ సమాజం ఒంటిపై జంధ్యం ధరించిన రోజున జంధ్యాల పూర్ణిమి అని అంటారని, శ్రీ భావనా ఋషి వారు మహా విష్ణువు నాభి యందు గల పద్మం కాఢ నుండి నారతీసి దారం సృష్టించిన రోజు ఈరోజు. మొదట వస్త్రం తయారు చేసి దేవతలకు సమర్పించగా పద్మశాలిల ఆడపడుచైన శ్రీమన్నారాయణ భార్య యగు శ్రీ మహా లక్ష్మి కి భావనాఋషి చీర సమర్పిస్తారని, సమస్త ఆడపడుచుల మాన రక్షకుడ అంటూ మిక్కిలి సంతోషించిన శ్రీ మహాలక్ష్మి తన చీర కొంగు అంచు నుంచి జరి దారం తీసి పద్మశాలి వారసుడైన భావనా ఋషి చేతికి కట్టిన రక్షాబంధన్ నేడు రాఖీ పండుగ. రాఖీ పౌర్ణమి అని భావిస్తారని సోదరా సోదరీమణులకు సమస్త



సమాజానికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ సభ్యులు శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయ కమిటి సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప విగ్రహ ప్రతిష్టకు హాజరైన కాంగ్రెస్ నాయకులు

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలంలోని నర్సింగాపూర్ లో ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా గురువారం అయ్యప్ప విగ్రహ ప్రతిష్ట జరుగగా వీణవంక మండల సీనియర్ కాంగ్రెస్ నేత చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకన్న, యాద గిరి, సునీల్ రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**జూలపల్లి, ప్రభాతవార్త :**



జూలపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం రోజున రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అన్నా చెల్లెళ్ల అనురాగానికి ప్రతికగగా జరుపుకునే పండుగను అన్న తమ్ముళ్ల అక్క చెల్లెలు ఆనందోత్సవాల మధ్య జరుపుకొని చెల్లెలు అన్నకు అక్కలు తమ్ములకు రాఖీలు కట్టి బాధల్లో ఆపదల్లో రక్షణగా ఉంటూ అనురాగానికి గుర్తుగా చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

***మఠంపల్లి ఆగస్ట్ 31 ప్రభాతవార్త***

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు.

# హుజూరాబాద్ వార్త



# మల్యాల మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యక్షుడిగా సుదర్శన్

**మల్యాల, ప్రభాత వార్త:**



కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో భాగంగా వివిధ విభాగాలకు చెందిన కమీటీలను నియమాకం చేస్తున్నట్లు చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం తెలిపారు. ఈ మేరకు గురువారం మల్యాల మండలం కాంగ్రెస్ పార్టీ సెల్ అధ్యక్షునిగా తక్కలపల్లి గ్రామానికి చెందిన సుల్తాన్ సుదర్శన్ నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని ఆయన పార్టీ నాయకులతో కలిసి సుదర్శన్ కి అందజేశారు. ఇదిలా ఉండగా తన నియామకానికి సహకరించిన మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ జడ్పిటిసి శోభారాణి ఆదిరెడ్డి, నాయకులు వెల్మల లక్ష్మారెడ్డి, కంచర్ల లక్ష్మణచారి, అంజిరెడ్డి, సతీష్ రెడ్డిలకు నూతనంగా నియామకమైన అధ్యక్షులు సుదర్శన్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలో 26 గ్రామాల్లో గురువారం రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరి గాయి. ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ళ ఆత్మీయత, అభిమానం, అనురాగాలు పంచుకోవడానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ ప్రతి సంవత్సరం పూ ర్ణిమ రోజున అక్కాచెల్లెళ్ళు, అన్నాదమ్ముళ్ళకు రాఖీలు కట్టి ఆత్మీయతను పంచుకుంటున్నారు.

# కులం పేరుతో దూషించిన ఇద్దరు వ్యక్తులపై ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసు నమోదు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

కులం పేరుతో దూషించిన ఇద్దరిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేశామని టౌన్ సిఐ బర్పాటి రమేష్ తెలిపారు. జమ్మికుంట పట్టణానికి చెందిన పొల్నేని సంపత్ రావు, సిద్ధారి సంపత్ రావు మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో జరిగిన ఓ భూమి పంచాయతీలో పెద్ద మనిషిగా వచ్చిన ఇల్లందకుంట మండలానికి చెందిన రామంచ భద్రయ్య అలియాస్ భరత్ నుకులం పేరుతో దూషించి అవమానపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# అన్నా బహుసాటే జయంతి వేడుకల్లో లోక ప్రవీణ్‌రెడ్డి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

ఆదిలాబాద్ పట్టణంలో అన్నా బహుసాటే వేడుకలను స్థానిక భగత్‌సింగ్ నగర్‌లో నిర్వ హించారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి లోక ప్రవీణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సంస్కర్త, సామాజిక వేత్త స్వర్గీయ శ్రీ అన్నా బహుసాటే మనందరికీ మార్గదర్శకం, ఆయన చూపిన మార్గంలో సమాజం నడవా లన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా మాదిరిగా ఏరియర్స్ చెల్లించాలి

**- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.

11వ వేజ్‌బోర్డు 23 నెలల ఏరియర్స్ ఆగస్టు నెల జీతంతో సెప్టెంబర్ 3వ తేదీన కోల్ ఇండియా మాదిరిగా సింగరేణిలో చెల్లించాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2ఎ గనిపై జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సింగరేణికి టర్నోవర్ 32,198 కోట్లు వచ్చిందని బోర్డు ఆఫ్ డైరెక్టర్ సమావేశంలో ప్రకటించాలని, లాభాల్లో నడుస్తున్న సింగరేణిలో రాజకీయ జోక్యం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.



వెంటనే కార్మికులకు ఏరియర్స్ చెల్లించేలా సర్క్యులర్ జారీ చేయాలని అన్నారు. అనంతరం రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సాయవేణి సతీష్, తాట్ల లక్ష్మయ్య, సంగాని సాంబయ్య, రాపల్లి వజ్ర వేణు, బీమునిపల్లి నారాయణ, వెంకట రాజం, శ్రీకాంత్ తదతరులున్నారు.

## సుందిళ్ల దేవాలయంలో అన్నదానం చేసిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకొని రామగిరి మండలం సుందిల్లలోని లక్ష్మీనర్సింహహహ స్వామి దేవాలయంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటిచందర్ పూజలు చేసి, భక్తులకు అన్నదానం నిర్వహించారు. రామగుండం ప్రజలకు మరింత సేవ చేసేందుకు తనను ఆశీర్వదించి, అసెంబ్లీకి పంపిస్తే, సిరిసిల్ల, సిద్ధిపేట స్థాయిలో రామగుండం నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట దేవాలయ కమిటీ చైర్మన్ మారం సమ్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాజలింగు, కార్పొరేటర్ పెంట రాజేష్ తదితరులున్నారు.

## నిరుపేద మహిళలకు చీరల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో గురువారం ఎన్టీపీసీ సాయి సేవా సమితిలో సీనియర్ లయన్ సభ్యులు బంక రామస్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేసి, కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు అన్నదానం, పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షురాలు కజాంపురం జయప్రద, సెక్రటరీ బంక కళావతి, ట్రెజరర్ మనిషా అగర్వాల్, మేడిశెట్టి గంగాధర్, తిలక్ చక్రవర్తి, కజాంపురం రాజేందర్, బేణిగోపాల్ త్రివేది, ఏలేశ్వరం చంద్రమౌళి తదితరులున్నారు.

## బకాయిలను ఆగస్టు నెల జీతంలో కలిపి చెల్లించాలని వినతులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

11 వేజ్‌బోర్డు ఏరియర్స్‌ను ఆగస్టు నెల జీతంతో కలిపి సెప్టెంబర్‌లో చెల్లించాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు సదానందం ఆధ్వర్యంలో ఏరియాలోని అన్ని గనులపై అధికారులకు వినతి పత్రాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్ ఇండియాలో ఆగస్టు నెలతో కలిపి వేజ్‌బోర్డు బకాయిలను చెల్లిస్తుంటే సింగరేణిలో మాత్రం ఇంత వరకు ఆ దిశగా ఆలోచన చేయడం లేదని, దాదాపు రెండు సంవత్సరాల బకాయిల కొరకు కార్మిక లోకం కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే ఆగస్టు నెల జీతంతో సెప్టెంబర్‌లో చెల్లింపులు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గనుల ఫిట్ సెక్రటరీలు, బ్రాంచి సెక్రటరీలు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.





చందుర్తి మండలంలో రక్షాబంధన్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అక్క చెల్లెల్లు అన్న తమ్ముల్లకు రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటారు. అనంతరం మిఠాయిలు తినిపించుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా చందుర్తి మండలంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, సాయి బాబా ఆలయం, సీతారామస్వామి ఆలయం, శివాలయం, హనుమాన్ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## బకాయిలను ఆగస్టు నెల జీతంలో కలిపి చెల్లించాలని వినతులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



11 వేజ్‌బోర్డు ఏరియర్స్‌ను ఆగస్టు నెల జీతంతో కలిపి సెప్టెంబర్‌లో చెల్లించాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు సదానందం ఆధ్వర్యంలో ఏరియాలోని అన్ని గనులపై అధికారులకు వినతి పత్రాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్ ఇండియాలో ఆగస్టు నెలతో కలిపి వేజ్‌బోర్డు బకాయిలను చెల్లిస్తుంటే సింగరేణిలో మాత్రం ఇంత వరకు ఆ దిశగా ఆలోచన చేయడం లేదని, దాదాపు రెండు సంవత్సరాల బకాయిల కొరకు కార్మిక లోకం కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే ఆగస్టు నెల జీతంతో సెప్టెంబర్‌లో చెల్లింపులు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గనుల ఫిట్ సెక్రటరీలు, బ్రాంచి సెక్రటరీలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## డయల్ 100పై పల్లెల్లో అవగాహన సదస్సులు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలో ఎస్ఐ శేఖర్ ఆధ్వర్యంలో డయల్ 100పై విస్తృతంగా ప్రజల్లో ప్రచారం కల్పిస్తూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గన్నేవానిపల్లెలో అవగాహన సదస్సు కల్పించిన పోలీసు సిబ్బంది డయల్ 100 ఆవశ్యకతను గ్రామస్తులకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు డయల్ చేస్తే నిమిషాల వ్యవధిలో పోలీసు సేవలు అందుతాయని కూడా తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పోలీసు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## తోట ఆగయ్యను కలిసిన ఎఎంసి చైర్మన్



ముస్తాబాద్, ప్రభాతవార్త.

పోతుగల్ గ్రామానికి చెందిన అక్కరాజు శ్రీనివాస్‌ను పోతుగల్ ఎఎంసి చైర్మన్‌గా నియమించడంతో బిఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యను మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలిశారు. శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందించి, అభినందనలు తెలిపిన ఆగయ్య శాలువాతో సత్కరించి, స్వీటు తినిపించారు. అలాగే ముస్తాబాద్ మండలంలోని ప్రముఖులను కలిశారు. టిఎస్ పిఎస్‌సి బోర్డు మాజీ సభ్యులు ఎర్రవెల్లి చంద్రశేఖర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో పదవీ కల్పించినందుకు ప్రజలకు సేవ చేస్తూ పార్టీకి సేవ చేస్తానని తెలుపుతూ శ్రీనివాస్ మంత్రి కెటిఆర్‌కు సహకరించిన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## కాంట్రాక్టు కార్మికులను ఓసిపి 5, రోడ్డు క్లీనింగ్‌లో తీసుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని మేడిపల్లి ఓసిపిలో ప్రారంభం నుంచి ప్రాజెక్ట్ మూతపడే వరకు పని చేసిన 14 మంది కాంట్రాక్టు కార్మికులకు ఓసిపి 5, ఇంక్లయిన్ రోడ్డు ఊడ్చుడంలో గానీ, ఆర్జీ 1 లోని ఇతర కాంట్రాక్టు విభాగాల్లో పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎఐటియుసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నాయకులు ఎం.ఎ.గౌస్, శనిగల శ్రీనివాస్‌లు గురువారం సెక్టార్ 2 సివిల్ డిపార్ట్‌మెంట్ వద్ద కార్మికులతో కలిసి నిరసన చేపట్టారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి వారికి తగిన న్యాయం చేయాలని, లేకుంటే ఎఐటియుసి ఆధ్వర్యంలో జిఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

# ఉత్తంభాలేరావుకు అన్నబావు సాటే జన్మభూమి అవార్డు

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ తాలూకా అన్నబావు సాటే కమిటి అధ్యక్షుడు, తానూర్ మండల మాజీ జడ్పిటిసి ఉత్తంభాలేరావు గురువారం అన్నబావు సాటే జన్మ భూమి అవార్డు అందుకున్నారు. అన్నబావు సాటే మనుమడు సచిన్‌బావు సాటే చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సంద ర్భంగా సచిన్‌బావు సాటే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి, బడుగు,బలహీనవర్గాల అభివృద్ధి కోసం ఆర్థికంగా, సామాజికంగా సహాయ సహ కారాలు అందిస్తూ అన్నబావు సాటే జీవిత చరిత్ర వారి ఆశయాలను సమాజంలో తీసుకు వెళ్తూ కృషిచేస్తున్న ఉత్తంభాలేరావుకు ఈ పురస్కారం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఉత్తం భలేరావు మాట్లాడుతూ తనవంతుగా అన్నబావు సాటే కమిటి తరపున ప్రతీ ఒక్కరికీ సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు. నిరుపేద కుటుం బాలకు ఆసుపత్రి ఖర్చులు, చదువుల్లో, ఆటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పేద విద్యార్థులకు కమిటి సహకారం, దాతల సహకారంతో ఆర్థికంగా కృషి చేస్తున్నామని తెలిపారు. పేద క్రీడాకారులకు అందరి సహకారంతో రూ.4 లక్షలు, వైద్యం కోసం డబ్బులు లేనివారికి రూ.2 లక్షలు, ఎంబిబిఎస్ అమ్మాయికి రూ.2 లక్షలు ఇలా అనేక మందికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించి వారిఅభివృద్ధి కోసం కృషిచేశామని చెప్పారు. భవిష్యత్తులో కూడా సామాజికంగా, ఆర్థికంగా కమిటి తరపున కృషిచేస్తు అన్నబావు సాటే ఆశయాలను ముందుకు సాగిస్తామన్నారు.

## చొప్పదండి వార్త



## కొమిర లో పౌర హక్కుల దినోత్సవం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం కొమిర గ్రామ ఎస్‌సి కాలనీలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గురువారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి. రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎస్‌సి, ఎస్‌టి ల కులాలపై అనాధిగా వస్తున్న అంటరానితనాన్ని రూపుమాపడానికై దళితులకు ఉన్న హక్కులు తెలియజేయడానికి అందరూ సోదర భావంతో మెలగాలని దళితులపై జరుగుతున్న అత్యాచారాలను మోసాలను అరికట్టడానికి ఉద్దేశించిన కార్యక్రమమే పౌర హక్కుల దినోత్సం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఐరెడ్డి సరోజన, కిషన్ రెడ్డి, పోత్కపల్లి పోలీస్ సిబ్బంది రామకృష్ణ, హెచ్‌డబ్ల్యూఓ సత్యనారాయణ, వార్డు సభ్యులు రాచర్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా రక్షాబంధన్ సందడి

ముధోల్, ప్రభాతవార్త :





అన్నా చెల్లెళ్ల అను బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను గురువారం ప్రజలు ఘనంగా జరుపు కున్నారు. రక్షాబంధన్ సంద ర్భంగా ఇంటింటా సందడి వాతావరణం నెలకొంది. రాఖీలను కొనుగోలు చేసి తోబుట్టువులు పుట్టింటికి చేరుకుని సోదరులకు రాఖీలు కట్టి హారతులు ఇచ్చారు. అలాగే చిన్నారులు కూడా తమ తమ్ముళ్లకు రాఖీలు కట్టారు. రాఖీ కట్టిన సోదరికి బహుమానం ఇచ్చి ఆశీర్వాదం తీసుకున్నారు. ముధోల్ నియోజకవర్గ వ్యాప్తంగా రక్షాబంధన్ సందడి నెలకొంది.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతిరూపమే రక్షాబంధన్

### -బిఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్

### -ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

ఉట్నూర్, ప్రభాతవార్త:

అన్నాచెల్లెళ్ల అను బంధానికి ప్రతిరూపమే రాఖీ పౌర్ణమి బీఆర్ ఎస్‌వీ



జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ అన్నారు. రాఖీ పండుగను ఉట్నూర్ మండలంలోని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహి స్తున్నారని తెలిపారు. రక్షాబంధన్ పురస్కరించుకొని గురువారం ఉదయం బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్‌కి వారి చెల్లెమ్మ రాఖీ కట్టి హారతి ఇచ్చి సోదర ప్రేమను చాటుకున్నారు. అన్న చెల్లెళ్ల అక్క తమ్ముళ్ల అనుబంధం రాఖీ పౌర్ణమి అని ఆ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆయన సూచించారు.

## అన్నా బహుసాటే జయంతి వేడుకల్లో లోక ప్రవీణ్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ పట్టణంలో అన్నా బహుసాటే వేడుకలను స్థానిక భగత్‌సింగ్ నగర్‌లో నిర్వ హించారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి లోక ప్రవీణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సంస్కర్త, సామాజిక వేత్త స్వర్గీయ శ్రీ అన్నా బహుసాటే మనందరికీ మార్గదర్శకం, ఆయన చూపిన మార్గంలో సమాజం నడవా లన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషి, సహకారంతో నిర్మల్ పట్టణం అన్నిరంగాల్లో అభివృద్ధిలో దూసుకువెళ్తుందని నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పోస్టాఫీసు నుంచి బంగల్‌పేట్ వినాయక్ సాగర్ వరకు చేపట్టిన బీటీ రోడ్డు పనులను గురువారం మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ సంబంధిత అధికారులతో కలిసి కాలినడకన తిరుగుతూ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం ఏర్పడిన తర్వాత నిర్మల్ పట్టణం అభివృద్ధిలో ముందుకువెళ్తుందని అన్నారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో రూ.3 కోట్ల నిధులు వెచ్చించి బీటీ రోడ్డు పనులు చేపడుతున్నామన్నారు. 42 వార్డుల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ, కల్వర్టు వంటివి పలు అభివృద్ధి పనులు అతి త్వరలోనే చేపడుతామన్నారు. ఆయనవెంట కమీషనర్ సివి ఎన్ రాజు, ఏఈ భువన్, కౌన్సిలర్లు లక్కాకుల నరహరి, మేడారం అపర్ణ ప్రదీప్, అబ్దుల్ మతీన్, కాంట్రాక్టర్ పుల్హాన్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో రక్షాబంధన్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. రాఖీ పౌర్ణమిని పురస్కరిం చుకొని అక్కా చెల్లెళ్లు అన్నాదమ్ములకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాఖీలు కట్టి పండగ వేడుకలను జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ఆయన సోదరీమణులు రాఖీలు కట్టి ఆశీస్సులందించారు. అలాగే చందర్ కుమార్తె ఉజ్వల సోదరుడు మణిదీప్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పాలకుర్తి మండలం కుక్కలగుడూర్‌లో రాఖీ పౌర్ణమి సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు పలువురు మహిళలు రాఖీలు కట్టారు.

## పదవీ విరమణ సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 సెక్యూరిటీ విభాగంలో సీనియర్ సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన జమ్ముల జానకీ రాంకు జిఎం కార్యాలయం ఆవరణలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ హాజరై పదవీ విరమణ పొందిన జమ్ముల జానకీ రాంకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి, ఆయన సేవలను కొనియాడారు. శేష జీవితం కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాల నడుమ గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ఎస్‌ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డిజిఎం సివిల్ ధనుంజయ, సర్వే అధికారి దేశాయ్ నాయక్, ఎస్ఇ పర్చేజ్ చంద్ర రాజు, ఎస్టేట్స్ అధికారి సురేష్‌బాబు, డివైఎస్ఎం తిరుపతి రెడ్డి, డివైపిఎం వంశీధర్, నాయకులు, ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక యజ్ఞోపవీత దారణ మహోత్సవం

*కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :*

పట్టణ పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఓల్డ్ కాలనీలోని శ్రీ ఉమా మహేశ్వర మార్కండేయ దేవాలయంలో సామూహిక యజ్ఞోపవీత ధారణ మహోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున పద్మశాలీ కులబాంధవులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముందుగా ప్రత్యేక పూజా కార్యక్రమం, అభిషేకమం మరియు గాయత్రి యజ్ఞం నిర్వహించి సామూహిక యజ్ఞోపవీత ధారణ చేసుకున్నారు. అనంతరం మహిళా మణుల ఆధ్వర్యంలో కులబాంధవులందరికి రాఖీ కట్టి రక్ష బంధన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నట్లు కాగజ్‌నగర్ పట్టన పద్మశాలీ సేవా సంగం అధ్యక్షులు దాసరి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు గడదాసు నారాయణ, ఉపాధ్యాక్షులు వంకరి రవికుమార్, పదాల రాజయ్య, పొట్లబత్తిని సదానందం, గౌరవ సలహాదారులు గడదాసు శంకరయ్య, బంక వీరయ్య, గాదె వెంకటయ్య, సంయుక్త కార్యదర్శులు బొల్లు చంద్రమౌళి దంపతులు, అర్చకులు కరుణాకర్ (కన్నయ్య), పరికిపండ్ల హరినాథ్, పద్మశాలీ కులబాంధవులు పాల్గొన్నారు.

## ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్

*కాగజ్‌నగర్, ప్రభాతవార్త :*



అక్క తమ్ముడు అన్న చెల్లెళ్ల ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్ అని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. గురువారం ఎమ్మెల్యే నివాసంలో రాఖీ పండుగ సందర్భంగా మహిళలు చిన్నారులకు ఎమ్మెల్యేకు రాఖీలను కట్టారు. ఈ సదర్భంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ సోదరులు క్షేమంగా ఉండాలని అక్క చెల్లెళ్ల రాఖీ కట్టి ప్రేమ అప్యాయతను చాటుకుంటారని సోదరీమణులకు అండగా ఉంటామని అన్నదమ్ములు భరోసా ఇచ్చే పండుగ రక్షాబంధన్ అని అన్నారు. జీవో 317 బాధిత ఉపాధ్యాయినిలు ఎమ్మెల్యేను కలిసి రాఖీలు కట్టారు. సిర్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఆర్ఎస్ టికెట్ వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రమాదేవి దంపతులు ఉపాధ్యాయినిలకు చీరలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో జీవో 317 బాధిత ఉపాధ్యాయినిలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశుమంఇర్‌లో ఘనంగా రక్షాబంధన్

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*



శ్రీ సరస్వతి శిశుమందిర్ ద్వారకానగర్ కాగజ్‌నగర్ పాఠశాలలో గురువారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగా సోదరీ సోదరీమనుల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండగ మరియు చరిత్రలో వమావిష్ణువు, రాణి కర్ణావతి,అలగ్జాండర్ కథల ద్వారా కార్యక్రమ విశిష్ఠతను ప్రధానార్యులు భవాని తెలియజేశారు. అనంతరం చిన్నారులు నేను నీరు రక్ష నీవు నాకు రక్ష మనమంతా మనమంతా దేశానికి రక్ష అంటూ రక్ష మంత్రం, పఠిస్తూ ఒకరికొకరు రక్షాధారణ గావించారు. విద్యార్థులు రాఖీ ఆకారంలో నిలబడి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు డాక్టర్ దామోదర్‌రావు, సంఘ కార్యకర్త మొర్ల సత్యనారాయణ, ఆచార్య బృందం పాల్గొన్నారు.

## నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన టౌన్ సీఐ కరుణాకర్

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*




వేములవాడ పట్టణ పరిధిలో గత కొన్ని రోజులుగా వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ పట్టణ సిఐ కరుణాకర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మల్లారంకు చెందిన సంపంగి మైసయ్య అనే వ్యక్తి గత కొద్దిరోజులుగా వేములవాడ వరుస దొంగతనాలకు పాల్పడుతుండగా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా నమ్మదగిన సమాచారం మేరకు శాత్రాజుపల్లి గ్రామ శివారులో అతని పట్టుకొని అతని వద్ద నుండి టివిఎస్ ఎక్స్‌ఎల్ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెల్లడించారు.

## అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అప్యాయతకు ప్రతీక రక్షాబంధన్

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య అప్యాయత అనురాగాలకు ప్రతీక రక్షాబంధన్ అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని ఆది శ్రీనివాస్ నివాసంలో ఆయన సోదరి లీల ఆది శ్రీనివాస్‌కు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

## అనుబంధానికి రక్ష రాఖీ...

...కాగజ్‌నగర్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*



భారతీయ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతిరూపంగా భావించే రక్షాబంధన్ వేడుకలను కాగజ్‌నగర్ మండల వ్యాప్తంగా గురువారం రక్షా ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. అక్కా చెల్లెలు, అన్నదమ్ముళ్ల ప్రేమాను రాగాలకు ప్రతీకగా నిలిచి వారి మధ్య బంధం కలకాలం నిల బడాలనే ఈ పండుగను జరుపుకుంటారు. అక్కాచెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి అనురాగాన్ని చాటుకున్నారు. ఆడపడుచులు పుట్టించికి చేరుకుని తమ సోదరులకు ప్రేమతో, కలకాలం సతోషంగా ఉడాలని జీవించాలని ఆకాంక్షిస్తూ రాఖీలు కట్టి దీవించారు. తమ సోదరుడు ఎప్పుడూ ఉన్నత స్థితిలో ఉండాలని సోదరీమణులు దీవిస్తే... తమ అక్కాచెల్లెళ్లకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని అన్నదమ్ములు అభయ మిచ్చి నూతన వస్త్రాలు, బహుమతులను కానుకగా అందజేశారు. అనంతరం ఒకరికొకరు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాఖీ పండుగ సందర్భంగా మార్కెట్‌లోని స్వీట్స్, రాఖీ దుకాణాలు జనంతో కిటకిట లాడాయి. రాఖీ పండుగను పురస్కరంచుకుని ఆయా గ్రామాల్లోని ఆల యాల్లో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు.

# వేములవాడ వార్త

## జనంలోకి మనం...

– ఏనుగు మనోహర్‌రెడ్డి పిలుపు

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



రాఖీ పౌర్ణమి సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏనుగు మనోహర్‌రెడ్డి కార్యకర్తలు, అభిమానులకు శుభవార్త తెలిపారు. త్వరలో జనంలోకి మనం అంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ తీర్థం తీసుకున్న ఏనుగు మనోహర్‌రెడ్డి, ఆయన అనుచరులకు పదవుల విషయంలో పార్టీ పెద్దలు వ్యవహరించిన తీరుపై అభిమానులు ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏనుగు మనోహర్‌రెడ్డి వర్గం ఆయనన్ను పోటీలో ఉండాలని సూచించినా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉందామని ఆయన అనుచరులకు నచ్చజెబుతూ వచ్చినట్లు తెలిసింది. ఇప్పుడు మంచి నిర్ణయంతో మీ ముందుకు అంటూ ప్రకటన విడుదల చేయడం గమనార్హం. ఈ ప్రకటనతో ఏనుగు నిర్ణం ఏమిటో అని సర్వత్రా చ్చనీయాంశమైంది.

## ఘనంగా రాఖీ పూర్ణిమ వేడుకలు

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



వేములవాడ పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్‌లో రాఖీ పూర్ణిమ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థినీలు విద్యార్థులకు ఒకరికొకరు రాఖీలు కట్టి సోదరభావం చాటారు. ఈ సందర్భంగా పాఠశాల కార్యదర్శి మోటూరి మధు మాట్లాడుతూ దేశంలో పుట్టిన ప్రతిఒక్కరూ తోటివారి పట్ల ఎల్లవేళలా సోదరభావం కలిగి ఉండాలని, మనం ఒకరికొకరం రక్షగా ఉంటూ దేశాన్ని ధర్మానికి రక్షగా ఉండాలన్నారు. అనంతరం ప్రధానాచార్యులు రక్షాబంధనం శ్లోకం చదవగా విద్యార్థినీ విద్యార్థులు మాతాజీలు ఆచార్యులు అనుసరిస్తూ ఒకరికొకరు రాఖీ కట్టారు. తదనంతరం మాతాజీలు విద్యార్థులు వివిధ బృందాలుగా వెళ్లి పాఠశాల పోషకులు గ్రామాల్లోని ప్రజలకు రాఖీలు కట్టి రక్షాబంధన్ విశిష్టతను చాటారు.

## సిరిసిల్ల మార్కెట్ కమిటీ పాలకవర్గానికి ఘన సత్కారం

**తంగళపల్లి, ప్రభాతవార్త :** సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా నియాకమైన పూసపల్లి సరస్వతి, వైస్ చైర్మన్ బండారి శ్యాం ప్రసాద్, డైరెక్టర్లు బైరి రమేష్, వంగ తిరుపతిరెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి, కంది భాస్కర్‌రెడ్డిలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు జవహర్‌రెడ్డి ఆధ్వర్య ర్యంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు అక్కనపెల్లి కృష్ణభగవాన్, నేరెళ్ల అనిల్‌గౌడ్, అంకారపు మహేందర్ తదితరులు ఉన్నారు.



# ప్రజల హక్కులకు భంగం కల్పిస్తే చట్టపరంగా చర్యలు




మంథని రూరల్ - ప్రభాతవార్త

ప్రజల హక్కులకు భంగం కల్పించే విధంగా ఎవరూ ప్రయత్నించినను వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మంథని ఎస్సై కిరణ్ అన్నారు. రామగుండం సీపి రెమారాజేశ్వరి ఆదేశాల మేరకు గురువారం మండలంలోని రచ్చపల్లి గ్రామంలో పౌరహక్కులపైన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం దా ్వర ప్రజలకు కలి ్పంచిన పౌర హక్కుల గురించి ఆయన ప్రజలకు వివరించారు. గ్రామసభ ద్వార ప్రజలను చైతన్యపర్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కంటాక్టు ప్రోగ్రాం

మంథని - ప్రభాతవార్త

సమాజంలో నేరాల నిర్మూలన కోసమే పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాంలు నిర్వహిస్తామని ప్రజల రక్షణ వారి భద్రత పోలీసుల భాద్యతని మంథని సిఐ సతీష్ అన్నారు. గురువారం పట్టణంలోని పోచమ్మవాడలో కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీలు చేయటంతో పాటు వాటి పేపర్లను పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ సతీష్ మాట్లాడుతూ గ్రామాల్లోకి వార్డుల్లోకి కొత్త వ ్యక్తులు నేరస్తులు షల్టర్ తీసుకుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కొత్తవారు ఇంటి అద్దెకు వస్తే వారి పూర్తి సమాచారం తీసుకోవాలన్నారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఏమైన సమస్యలుంటే తమదృష్టికి తీసుకరావాలని లేదా 100 డయల్ చేసి సూచించాలన్నారు. సైబర్ నేరాలు మోసగాళ్ల ఫోన్‌కాల్స్ మెసేజ్‌లకు వాట్సప్ కాల్స్‌కు స్పందించవద్దని ఆయన సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు రోడ్డు భధ్రత నియమాలను పాటించాలని చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ద్విచక్రవాహనాలు



నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలి్గ ఉండాలన్నారు. గ్రామాల్లో మరింత స్వీయ రక్షణ కోసం సిసి కెమెరాలను అమర్చుకోవాలన్నారు. భధ్రతాపరమైన అంశాల్లో సీసీ కెమెరాలు కీలకభూమిక పోషిస్తుందన్నారు. అదేవిధంగా మహిళల రక్షణ కోసం షీటీం ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మంథని ఎస్సై కిరణ్‌తో పాటు పలువురు పోలీసులు పాల్గొన్నారు.

# కంట్రోలర్ కెఆర్ రెడ్డి సేవలు మరువలేనివి

మంథని - ప్రభాతవార్త

మంథని ఆర్టీసీ డిపోలోల 34సంవత్సరాలు విదులు నిర్వహించి సంస్థ అభివృద్ధికి ఎన్నో రకాలుగా సేవలుచేసి పదవీ విరమణ చేసు ్తన్న కంట్రోలర్ కెఆర్ రెడ్డి సేవలు మరువలేనివని మంథనీ ఆర్టీసీ డిఎం రాజశేఖరం అన్నారు. గురువారం డిపో ఆవరణలో జరిగిన పదవీవీడ్కోలు కార్యక్రమంలో డిఎంతో పాటు సిబ్బంది కెఆర్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ ఆర్టీసికి సంబంధించిన కోట్ల విలువైన కాటారం లో బస్టాండ్ అన్యాక్రాంతం కాకుండా కాపాడడని అదేవిధంగా కంట్రోలర్‌గా విదులు నిర్వహించిన సమయంలో అనేక మంది ప్రయాణికుల సమాన్లు బసు ్సల్లో మరిచిపోగా వాటిని సకాలంలో వారికి అందించి ప్రయాణికుల మన్ననలను అందుకున్నాడని ఇలాంటి వ ్యక్తి పదవీవిరమణతో డిపోలో లోటు ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా డిపో



మేనేజర్‌తో పాటు సిబ్బంది కెఆర్ రెడ్డిని సన్మానించి ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిపో సూపరిండెంట్ ప్రసన్న, ఎంఎఫ్ రామస్వామి, యూనియన్‌నాయకులు కెకె రెడ్డి, ఎంఎస్‌రెడ్డి,బికె స్వామి, గణేష్, సాగర్, జమీల్, జిపిరెడ్డితో పాటు గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

## - కిటకిటలాడిన బస్టాండ్ షాపింగ్ సెంటర్లు

మంథని - ప్రభాతవార్త

రాఖీ పండుగను పురస్కరించుకుని గురువారం మంథని ప్రాంతంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అక్కాచెల్లెల్లు అన్నాదమ్ముల‌కు రాఖీలు కట్టి తమ సోదరభావాన్ని వ్యక్తం చేశారు. రాఖీ కట్టిన అక్కా చెల్లెల్లకు అండగా మేముంటామని సోదరులు ధీమా ఇచ్చారు. ప్రతి ఇల్లు తొబుట్టువులతో కళకళలాడింది. రాఖీ పండుగ సందర్భంగా మంథని బస్టాండ్‌లో మహిళలతో నిండిపోయింది. దూర ప్రాంతంలో ఉన్న అన్నదమ్ములకు రాఖీలు కట్టడానికి అక్కా చెల్లెలు బస్సుల ద్వార ప్రయాణం చేశారు. అదేవిధంగా పట్టణంలోని రాఖీ కేంద్రాలతో పాటు స్వీట్ హౌజ్‌లు, బట్టల దుకాణాలు కిటకిటలాడాయి. ఆడబిడ్డలతో ప్రతి ఇట్లు పండుగలా మారిపోయింది. **-వైభవంగా యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం**

శ్రావణపౌర్ణమి సందర్భంగా రాఖీ పండుగతో పాటు జజధ్యా పౌర్ణమిగా పిలుస్తారు. ఈరోజు అందరు యజ్ఞోపవీత ధారణ చేసుకుంటారు. దీనిలో భాగంగా మంథని పట్టణంలోని పలువీధుల్లో సామూహికంగా యజ్ఞోపవీతధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేదపండితుల మంత్రోచా్చరణల మద్య నూతన యజ్ఞోపవీతధారణ చేశారు.

## నిజాయితీ చాటుకున్న హోమ్‌గార్డ్ కిరణ్‌కుమార్

మిర్యాలగూడ క్రైం, అగస్టు 31 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని అర్టీసి బస్టాండ్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న హోమ్‌గార్డ్ కోడిరెక్క కిరణ్‌కుమార్ నిజాయితీని చాటుకున్నాడు. గురువారం రోడ్డుపై మని పర్సుపడి ఉండడం చూసి అందులో రూ.37వేల నగదు, అదార్, క్రికెట్‌కార్డ్సు ఉన్నాయి. పర్స్‌ని మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుకు అందజేశారు. అదార్‌కార్డు అధారంగా బాధితుడు మిర్యాలగూడ పట్టణ శివారులోని రాంనగర్ బంధం నివాసి గుండా నవీన్‌గా గుర్తించారు. పోయిందనుకున్న నగదు పర్సు



దొరకడం పట్ల బాధితుడు నవీన్ హోమ్‌గార్డ్ కిరణ్‌కుమార్‌కు, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ వారు నిజాయితీకి మారు పేరు అని ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత చేరువ అవుతున్నారని అనడానికి ఇలాంటి సంఘటనలే నిదర్శమన్నారు.

మంథని వార్త



## కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షునిగా శ్రీనివాస్

మంథని - ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ మంథని మండల బిసి సెల్ అధ్యక్షునిగా మండలంలోని పుట్టపాక గ్రామ మాజీ సర్పంచ్ అయిలి శ్రీనివాస్ నియమించగా గురువారం ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు ఆయనకు నియామాక పత్రాన్ని అందించారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యమ్రంలో అయిలి శ్రీనివాస్‌కు నియామాక పత్రాన్ని అందించారు. అదేవిధంగా జిల్లా బిసి సెల్ ప్రధానకార్యదర్శిగా గోటికార్ కిషన్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి బిసిలు అండగా ఉంటారని వచ్చే ఎన్నికల్లో బిసిలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపే విధంగా బిసిసెల్ నాయకులు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## టిపిసిసి మైనార్టీసెల్ రాష్ట్ర కార్యదర్శిగా జమీల్ అహ్మద్ నియామాకం

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ కార్యదర్శిగా మంథనికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జమీల్ అహ్మద్‌ను రాష్ట్ర అద్యక్షుడు సోహెల్ అబ్దుల్లా నియమించగా గురువారం మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు నియామాక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీలు అందరు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని రానున్న ఎన్నికల వరకు మంథని నియోజకవర్గంలో మైనార్టీలను ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషిచేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా తనకు రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి పదవికి ఎంపిక చేసిన రాష్ట్ర అద్యక్షునితో పాటు ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబుకు జిల్లా అధ్యక్షుడు అక్బర్ అలీ, మండల అధ్యక్షుడు అబ్దుల్, అజీంఖాన్, వాసుద్దీన్‌లకు జమీల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి అయేషా ఫాతిమా ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యవర్గ సభ్యునిగా నాగిరెడ్డి

మిర్యాలగూడ రూరల్, అగస్టు 31 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ నల్ల గొండ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి అదేశానుసారం బిజెపి జిల్లా కార్యవర్గ స్యునిగా మిర్యాలగూడ మ ండలం శ్రీనివా స్‌నగర్‌కు చెందిన సజ్జల నాగిరెడ్డి నియామకమయ్యారు.



గురువారం నియామక ఉత్తర్వులు అందుకున్న నాగిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని బిజెపి పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షులు చల్లమళ్ల సీతారాంరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్, మండల అధ్యక్షులు పులి విద్యాసాగర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికి ఇవ్వాలి

## సీపీయం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

మోత్కూరు, ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రవేశపెట్టిన, దళిత బంధు, చేతి వృత్తిదారులకు లక్ష రూపాయలు, బీసీ బంధు గృహలక్ష్మి పథకాలను షరతులు లేకుండా అర్హులైన పేదలందరికి ఇవ్వాలని, సీపీయం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం పాలుడుగు గ్రామంలో సీపీయం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలను కలిసి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ .. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికి అందడం లేదని, రాజకీయ నాయకుల జోక్యంతో పైరవీ కార్లకు, అన్ని విధాల ఆర్థికంగా ఉన్న వారి అనుచరులే అవి కాజేస్తూ, ప్రభుత్వ లక్ష్యాలను నీరుకారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కోసం ప్రవేశపెట్టామని చెపుతున్న ప్రభుత్వం, పేదలకు అందించడంలో విఫలమైందని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ సంక్షేమ పథకాలలో, రాజకీయ జోక్యం నివారించి రాజకీయాలకు అతీతంగా, సంబంధిత అధికారులతో గ్రామాలలోని పేదలను గుర్తించి వారి గ్రా ప్రజల సమక్షంలో, గ్రామ సభలలో ఎంపిక చేసి, ఎలాంటి షరతులు లేకుండా వారినిక ప్రభుత్వం



ప్రకటించిన పథకాలను అందించాలని కోరారు. ఇండ్లు లేని నిరుపేదలు గ్రామాలలో అనేక మంది, ప్రభుత్వం ప్రకటించిన గృహలక్ష్మి పథకం కోసం ఎదురుచూస్తున్నారని, వారికి ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన వారందరికి ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి గంగయ్య, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, అడివు అంజమ్మ, అడేపు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయ పునః నిర్మాణం భూమి పూజ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

మల్లాపురం గ్రామంలో పురాతనమైన హనుమాన్ ఆలయము శిధిలావస్థలో ఉన్నది ఆ గుడి పునర్ నిర్మించాలన్న సంకల్పంతో గ్రామ పురోహితులు రామూర్తి శర్మ శివాలయ అర్చకులు మనీష్ శుక్ల పురోహితులతో గ్రామ సర్పంచ్ కర్రే వెంకటయ్య గురువారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ ముఖ్య నిర్వాహన బాధ్యతలు మంత్రి బిక్షపతి, మాజీ రిటైర్ అగ్రికల్చర్ ఆఫీసర్ రామలింగం తీసుకున్నారు. 20 ఫీట్ల హనుమాన్ విగ్రహాన్ని నిర్మాణానికి చందాలుగా చింతకుంట్ల సోమిరెడ్డి రూ.15వేలు, కర్రే మల్లయ్య 50 బ్యాగ్‌ల సిమెంట్, ఆర్యవైశ్య సంఘం కృష్ణమూర్తి రూ.25వేలు విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి వార్డు సభ్యులు జిన్న బాలరాజు, గుల్లెని భాస్కర్, జిడిమడ్ల కృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు కర్రె మల్లేష్, గ్రామ పెద్దలు ఒగ్గు బిక్షపతి, బరిగే నర్సింహుల,



బాలరాజు, గడసంతల ఆంజనేయులు, కారింగుల కృష్ణయ్య, దేవరుప్పల నరేందర్, దుద్దురు సిద్ధులు, మాజీ వార్డు సభ్యులు దుద్దురు రాజు, కర్రే చంద్రశేఖర్ గౌడ్, శ్రీశైలం, కర్రే జంగయ్య, ఇండ్ల కృష్ణయ్య, భజన భక్త మండలి సభ్యులు సిద్ధులు, రాజు, ప్రభాకర్ చారి, సత్తయ్య, మేస్త్రి, సంఘం ఉపాధ్యక్షులు బరిగే ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీ శివరాంరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పలువురు ప్రముఖులు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

చిట్యాలకు పదోన్నతిపై వెళ్తున్న ఏసీపీ శివరాం రెడ్డిని యాదగిరిగుట్టలో వారి యొక్క చాంబర్‌లో పలువురు ప్రముఖులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ జహంగీర్, తెలుగుదేశం పార్టీ నాయకులు సత్యనారాయణ గౌడ్, మొహమ్మద్ జహీద్, బీఆర్ఎస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్,



మహమ్మద్ ఆసిఫ్, మునగవారు పాల్గొని వారిని సన్మానం చేయడం జరిగింది.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

మండలంలోని రాయిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో మంజూరు చెక్కును లబ్దిదారుడు జెట్ట సాగర్‌కు రూ.45వేల చెక్కును బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ కోరే బిక్షపతి, సర్పంచ్ పంజాల సుమతి శ్రీనివాస్ గౌడ్, గ్రామ వాఖ అధ్యక్షులు పంజాల మల్లేష్ గౌడ్, ఉపసర్పంచ్ సంధ్య మధు, నాయకులు బెజ్జర




బోయిన సత్యనారాయణ, గాజుల వెంకటేష్, మాధ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గానుగపురంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీపీ

తుర్కపల్లి ప్రభాతవార్త:

ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి మూడవసారి ఎమ్మెల్యేగా 60వేల మెజారిటీతో గెలవాలని తుర్కపల్లి మండల ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, మాదాపురం బిఆర్ఎస్ నాయకులు కలిసి మహారాష్ట్రలోని గానుగాపురంలో



గురువారం శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరినాయక్, ఎస్ఎంసీ చైర్మన్ కోడూరి కొమరయ్య, సీతరాజు, కృష్ణ, ు పగిడిపల్లి నరేష్, సిద్ధంకి మహేష్, మహాదేవుని భాను, రాములు, లక్ష్మయ్య, మోహన్, కార్తీక్ పాల్గొన్నారు.

## పేద ఇంటి పెళ్లికి వరంగా కళ్యాణి లక్ష్మీ పథకం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండలంలోని మొరిపిరాల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన కళ్యాణ లోక్మ చెక్కును లబ్ధిదారులు అయిన బొంగు కరుణకి గ్రామ సర్పంచ్ సామ తిర్మల్ రెడిన్న, మండల ఆర్ఐ చిప్పలపల్లి యాదగిరి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్ సౌజన్యంతో సమకూర్చిన ఆర్థిక సహాయాలను గురువారం మండలంలోని మొగిళిపాక పాపయ్య తల్లి మొగళిపాక పాపయ్య తల్లి మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా .. రూ.10వేలు, అనారోగ్యంతో బాధపడుతున్న చలిచీమల స్వామి రూ.5వేలు, అనారోగ్యంతో మృతిచెందిన బొల్లుల నర్సింహ కుటుంబానికి రూ.5వేలు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్యగౌడ్, మామిడి సత్తిరెడ్డి, యాస అంజిరెడ్డి, రచ్చ యాదగిరి, నరేంద్రచారి, జదిగే నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

**-ఏజెఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో**

మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన శేక్‌గుంశ్, సుమన కుటుంబ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో వారికి ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి సంగారెడ్డి సౌజన్యంతో సమకూర్చిన రూ.10వేలు టీ షాప్ పెట్టుకొనడానికి గురువారం ఫౌండేషన్ సభ్యులు అందించారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

వలిగొండ, ప్రభాతవార్త :



రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నతమ్ముళ్ళు .. అక్కచెల్లెళ్ళు కలయికనే రాఖీ పౌర్ణమి ప్రత్యేకతగా జరుకోవడం ఆనవాయితీ. గురువారం మండలంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో స్థానిక పోలీసులకు ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు రక్ష బంధం చేయడం జరిగింది. ఎస్సై పెండ్యాల ప్రభాకర్‌కు, ఏఎస్సై శ్యాసుందర్‌రెడ్డి పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఎస్సై విద్యార్థులను ఆశీర్వదించి అనుభవించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## గొంగిడి మహేందర్‌రెడ్డికి రాఖీ కట్టిన నియోజకవర్గ మహిళలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి



మహిళలు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా రాఖీలు కట్టిన సోదరిమణులకు గొంగిడి మహేందర్‌రెడ్డి దీవేనలు అందజేశారు. రాఖీలు కట్టిన వారిలో అనసూయ, విజయ, కళ్లెం స్వామి తదితరులు ఉన్నారు.

# మచ్చలేని మహా మనిషి చెన్నమనేని రాజేశ్వర రావు

**- రాజేశ్వర రావు సామాజిక సేవలు మరువలేనివి**





**వేములవాడ, ప్రభాతవార్త:** మచ్చలేని మహా మనిషి చెన్నమనేని రాజేశ్వర రావు అని రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే దివంగత చెన్నమనేని రాజేశ్వర రావు శత జయంతి ఉత్సవాలను వేములవాడ సంగీత నిలయంలో గురువారం ఘనంగా జరిగాయి. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్ కుమార్, ఎమ్మెల్సీ రమణ, శాసన సభ్యులు చెన్నమనేని రమేష్, జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు చెన్నమనేని రాజేశ్వర రావు అభిమానులు పాల్గొని నివాళి అర్పించారు. అనంతరం రాజేశ్వర రావు జీవిత కాలపుపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ ఉత్సవ సభలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడు చెన్నమనేని రాజేశ్వర రావు సేవలు మరువలేనివని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ మొదటి తరం రాజకీయ వేత్తగా, నిరంతరం ప్రజల కోసం పోరాడిన గొప్ప నేత అని కొనియాడారు. తెలంగాణ రైతాంగం కోసం ఆనాటి కాలంలోనే వరద కాల్వ కోసం ఎత్తి పోతల పథకాల కోసం పోరాడిన చరిత్ర ఆయనది అన్నారు. సిరిసిల్ల, వేములవాడ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా వారి సేవలు మరువలేనివని పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో దూసుకుపోతుందని అన్నారు. శాసన సభ్యులు చెన్నమనేని రమేష్ మాట్లాడుతూ ప్యాకేజీ 9 మల్కపేట ప్రాజెక్టుకు తండ్రి పేరు పెట్టినందుకు సిఎంకెసిఆర్‌కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సెప్టెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కె.వెంకటేశ్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** సెప్టెంబర్ 9న కరీంనగర్, హుజురాబాద్ కోర్టుల పరిధిలో జాతీయ లోక్ అధాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరి కె.వెంకటేశ్ తెలిపారు. బుధవారం కరీంనగర్ కోర్టు ప్రాంగణంలోని న్యాయసేవా సదన్ భవనంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరి కే.వెంకటేశ్ పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ ఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికారి సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని అన్ని కోర్టులలో సెప్టెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. హుజురాబాద్ కోర్టులో 3 బెంచీలు, కరీంనగర్ కోర్టులో 5 బెంచిలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాజీపడదగిన క్రిమినల్ కేసులు. సివిల్, కుటుంబ తగాదాలు, చెక్కు బౌన్స్ కేసులు. మోటారు వాహనాల చట్టం కేసులతో పాటు డ్రంకెన్ డ్రైవ్, పెట్టి కేసులను పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 1274 క్రిమినల్, 256 సివిల్ మొత్తం 1530 రాజీ మార్గం ద్వారా పరిష్కారం చేసుకోగల కేసులను గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. ఇవి కాకుండా పెటట్టి చాలాన్ కేసులు, డ్రంకెన్ డ్రైవ్ కేసులు కూడా వేలలో ఉన్నాయన్నారు. లోక్ ఆదాలత్‌ను ఆశ్రయించడం ద్వారా ఫైన్, కేసులలో కొంత వెసలుబాటును ఇవ్వడానికి అవకాశం ఉంటుంది కాబట్టి కక్షిదారులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కరీంనగర్, హుజురాబాద్ కోర్టు పరిధిలో సెప్టెంబర్ 1 నుండి ప్రారంభించి 9,2023 వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# మీ రక్షణే పోలీసు బాధ్యత

మొదటి పేజి తరువాయి..





**తంగళ్లపల్లి, ప్రభాతవార్త:** మీ రక్షణే పోలీసు బాధ్యత అని ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా షీ టీమ్ ఆధ్వర్యంలో బద్దెనపల్లి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలో ఏర్పాటు చేసిన మహిళా రక్షణ పోలీసు బాధ్యత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌కు విద్యార్థినులు రాఖీలు కట్టారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మాది ఉమ్మడి కుటుంబమని, నాకు తొమ్మిది మంది అక్కా చెల్లెళ్ళు రాఖీ పండుగ సందర్భంగా నాకు రాఖీ కట్టడానికి ఎవరూ లేరని, నా అక్కా చెల్లెళ్ళ స్థానంలో మీరు అందరూ నాకు రాఖీ కట్టాలని నేను మీకు రక్షగా ఉంటానన్నారు. జిల్లాలో మహిళల రక్షణకు అనే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఆపరేషన్ జ్వాలా కార్యక్రమంతో విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. బస్‌లలో మహిళల రక్షణార్థం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థినిలు మహిళలు మౌనం వీడి ముందుకు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని, నిర్భయంగా ముందుకు వచ్చి మీ సమస్యలను చెప్పుకున్నప్పుడే మరింత భద్రత కల్పించగలుగుతామన్నారు. చదివే విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా విద్యకు దగ్గరగా ఉండి తమ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని, మహిళలు, విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వేధింపులకు గురయ్యే మహిళలు, విద్యార్థినీలు వెంటనే 100 డయల్, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425కు ఫిర్యాదు చేస్తే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. విద్యార్థినీలకు, పాఠశాల, కళాశాల విద్య చాలా ముఖ్యమైనదని ఎవరూ కూడా మీ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోకుండా మంచిగా చదువుకోవాలని ప్రతిఒక్కరూ ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడి అమ్మానాన్నలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, సిఐ సదన్ కుమార్, షీ టీమ్ ఎస్ఐ అంజయ్య, ప్రమీల, షీ టీమ్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ పద్మ ఉన్నారు.

### ప్రేగుబంధం విలువ చాటిచెప్పిన

# తమ్ముడిపై ఉన్న వృద్ధురాలి ప్రేమ

**- చెప్పులు లేకున్నా మండుటెండలో తమ్ముడికి రాఖీ కట్టడానికి కాలినడకన పయనం**

**- ఇంత అంత కాదు ఏకంగా 8 కిలోమీటర్లు ప్రయాణం**




**కరీంనగర్, ప్రభాతవార్త :** ఓ వృద్ధురాలికి తమ్ముడిపై ఉన్న ప్రేమ ఎల్లలు దాటింది. చూపరులకు ప్రేగు బంధం విలువ తెలియజేసింది. రాఖీ పండుగ వండుగ అనగానే అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళ బంధం గుర్తుకు వస్తుంది. రక్షా బంధన్ వారి మధ్య బంధానికి ప్రతీకగా భావించడం ఆనవాయితీ. కాఈన ఉరుకుల పరుగుల యాంత్రిక జీవితంలో ఈ బంధాలు కాన్త నన్నగిలుతున్న తరుణంలో కరీంనగర్ జిల్లా, జగిత్యాల జిల్లాల సరిహద్దున గల జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొత్తపల్లి నుండి 80 సంవత్సరాలు కలిగిన బక్కవ్వ అనే వృద్ధురాలు కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండలం కొండాయపల్లికి చెందిన తన తమ్ముడు మల్లేశంకు రాఖీ కట్టేందుకు ఒంటరిగా 8 కిలోమీటర్లు మండుటెండల్లో కాలి నడకన ప్రయాణించింది. శరీరంలో బలం వచ్చిపోయినా .. తమ్ముడిపై తనకున్న ప్రేమకు అలుపు లేదని నిరూపించింది. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా చెప్పులు లేకుండా 8 కిలోమీటర్లు నడిచి వస్తున్న వృద్ధురాలిని చూసిన ఓ యువకుడు ఎక్కడికి వెళ్తున్నావు అవ్వ అంటూ పలకరించాడు. అప్పుడు వృద్ధురాలి తన తమ్ముడికి రాఖీ కట్టబోతున్నానని బదులిచ్చింది. ఆ వీడియోను ఆ యువకుడు సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది. తమ్ముడంటే అంటే ఎంత ప్రేమో చెబుతూ తమ అక్క, చెల్లెల్లను గుర్తు చేసుకున్నారు నెటిజన్లు. మానవ సంబంధాలన్నీ డబ్బు సంబంధ బాంధవ్యాలుగా మారిన ఈ కాలంలో ఇలాంటి ప్రేమ కనవర్చడం నిజంగా అద్భుతం అని కొనియాడారు. ఇది కదా అక్క - తమ్ముడి అనుబంధానికి నిదర్శనం.

# ముగిసిన కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు

**- జిల్లాలో 485 మంది ఆశా, వైద్య సిబ్బంది బృందాలతో సర్వే**

**- 5 లక్షల 32 వేల 565 మందికి వైద్య పరీక్షలు**





**సిరిసిల్ల బ్యూరో, ఆగస్ట్ 31, ప్రభాతవార్త:** జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో చేపట్టిన కుష్టు వ్యాధి గ్రస్తుల ఉద్యమ కార్యక్రమం ముగిసింది. కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు ఉద్యమంలో భాగంగా ఆగస్ట్ 16 నుంచి 31 వరకు జిల్లాలో సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 485 ఆశా బృందాలు పాల్గొననగా వైద్య సిబ్బంది అందరు సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సర్వేలో మొత్తం 5 లక్ష 32 వేల 565 మందికి పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల్లో 854 మంది వ్యక్తులు అనుమానితులుగా గుర్తించారు. ఇందులో ఎనిమిది మందిని గుర్తించి బహుళ ఔషధ చికిత్స అందిస్తున్నారు. ఇంకా మిగిలిన అనుమానితుల వ్యక్తులను త్వరలో పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 16 మంది చికిత్స పొందుతున్నారు. కుష్టువ్యాధి లక్షణాలు ముఖ్యంగా చర్మంపై తెల్లని, ఎర్రని మచ్చలు, స్పర్శ జ్ఞానం కోల్పోయి ఉంటాయి. ఈ మచ్చలు దేహంలోని ఏ ప్రదేశంలోనైనా వస్తాయని, పరిపెరల్ నరాల్లో నొప్పి, వాపు కలిగి ఉండటం ఈ వ్యాధి లక్షణాలని వైద్యులు తెలిపారు. ఈ వ్యాధి వంశపారంపర్యంగా రాదని ఇది మైకోబాక్టీరియమ్ లెప్రే అనే సూక్ష్మ క్రిమిద్వారా సంక్రమిస్తుందన్నారు. ప్రారంభంలో చికిత్స తీసుకుంటే అంగవైకల్యం రాకుండ కాపాడుకోవచ్చని ఈ వ్యాధిని బహుళ చికిత్స ద్వారా నయం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రజితల ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో జిల్లాలోని డిప్యూటీ పారామెడికల్ అధికారులు చేపూరి శ్రీనివాస్, రేవూరి కాశీనాథం, రెబెల్లి శ్రీనివాస స్వామి, కూన సురేష్‌లు పర్యవేక్షించారు. ఈ వ్యాధికి చికిత్స ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా లభిస్తుందని వారు తెలిపారు.